మనసులోమాట

KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం	విజయనగరం	అనకాపల్లి
శ్రీకాకుళం	అల్లూరి జిల్లా (పాడేరు)	పార్వతీపురం

గురువారం 28 మే 2026 పేజీలు 16

అర్హత కలిగిన ఏ ఒక్కరి ఓటు తొలగించం

- పకడ్బంధీగా, పారదర్శకంగా ఎస్ఐఆర్
- జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి

విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 27:

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా, అర్హత కలిగిన ఏ ఒక్కరి ఓటును తొలగించే ప్రసక్తే లేదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి స్పష్టం చేశారు. అత్యంత ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించడం, అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ ప్రత్యేక సవరణ ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను జిల్లాలో పక్కాగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రక్రియపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, ఇఆర్ఓలతో జిల్లా కలెక్టర్ ఒక కీలక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సర్‌లో భాగంగా చేపట్టాల్సిన విధులు, నిబంధనలను పవర్ పాయింట్ ద్వారా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఆదేశాల ప్రకారం జూలై 1, 2026 అర్హత తేదీగా ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం జూన్ 15 నుండి ప్రారంభం కానుందని ..మిగతా 8లో

రాజకీయ రంగంలో మహిళకు ప్రాధాన్యత

2

- టీడీపీ లో 33 శాతం సీట్లు
- మహానాడులో ప్రకటించిన నారా లోకేష్
- ధన్యవాదాలు తెలిపిన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

ముఖ హాజరుకు తప్పని తిప్పలు

2

అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ లో

ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆకస్మిక తనిఖీ

2

సైన్స్ విద్యతో సమాజంలో మార్పు తీసుకురావాలి

- ఉపాధ్యాయులు సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి

పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 27:

ఉపాధ్యాయులు తమ బాధ్యతలను కేవలం తరగతి గదులకే పరిమితం చేయకుండా సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే దిశగా ముందుకు సాగాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి అన్నారు. సైన్స్ ఉపాధ్యాయులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన ప్రేరణాత్మకంగా మాట్లాడారు. నేటి డిజిటల్ యుగంలో ఉపాధ్యాయులకు ఎన్నో సాంకేతిక వనరులు అందుబాటులో ఉన్నాయని, యూట్యూబ్, ..మిగతా 3లో

ముఖ హాజరుకు తప్పని తిప్పలు

డుంబ్రిగుడ, మే 27, మనసులో మాట:

మారుమూల గిరిజన గ్రామాల్లో ఉపాధిహామీ పనుల్లో ముఖ హాజరుకు శ్రామికులకు ఇబ్బందులు తప్పడం లేదు. కొల్లాపుట్టు పంచాయతీ పరిధి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనుల్లో పని ప్రదేశాల్లో ముఖ హాజరుకు శ్రామికులు ఉదయం అయిదు నుంచి సాయంత్రం వరకు నిరీక్షిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. బీఎస్ఎన్ఎల్ టవర్లు ఉన్నప్పటికి సెల్ సంకేతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఉపాధిహామీ శ్రామికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూలి పనికి ఆధారపడిన సకాలంలో ముఖ హాజరు నమోదు కాకపోవడంతో పనిని కోల్పోవాల్సి ఉంటుందని కూలీలు ఆదేదన వ్యక్తం చేస్తున్నారు. పాత పద్ధతిని కొనసాగించి ఉపాధి పనులు కల్పించేలా అధికారులు చర్యలు చేపట్టాలని శ్రామికులు కోరుతున్నారు.

టిడిపికి మరో గవర్నర్ పోస్ట్.. ఛాన్స్ వారికే....!

రాజాం, మే 27,మనసులోమాట:

ఏపీకి కేంద్ర ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. కేంద్ర మంత్రివర్గ విస్తరణలో రెండు మంత్రి పదవులతో పాటు ఒక గవర్నర్ పోస్ట్ కేటాయించేందుకు నిర్ణయించింది అయితే అది తెలుగుదేశం పార్టీకి ఆ ఆఫర్ అని తెలుస్తోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వచ్చి ప్రభుత్వాలు కొలువుదీరాయి. బిజెపికి సానుకూల ఫలితాలు వచ్చాయి. అందుకే కేంద్ర మంత్రివర్గ విస్తరణతో పాటు మిత్రులతో మరింత బలం పెంచుకోవాలని చూస్తోంది బిజెపి. ఇప్పటికే తమిళనాడులో డీఎంకేతో స్నేహం చేసేందుకు.. ఎన్డీఏలోకి రప్పించేందుకు చర్చలు మొదలుపెట్టింది. ఇంకోవైపు టిడిపి తో మరింత బలం పెంచుకునేందుకు వీలుగా రాజకీయ అండదండలు ఇవ్వాలని నిర్ణయించింది. అందులో భాగంగా తెలుగుదేశం పార్టీకి ఒక గవర్నర్ పోస్ట్ ఇచ్చేందుకు సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

అశోక్ గజపతిరాజుకు అవకాశం..

టిడిపి సీనియర్ నేత పూసపాటి అశోక్ గజపతిరాజుకు గవర్నర్ ఛాన్స్ ఇచ్చిన సంగతి తెలిసిందే. కొద్ది రోజుల కిందట ఆయన గోవా గవర్నర్ గా నియమితులయ్యారు. అప్పట్లోనే రెండో గవర్నర్ పోస్ట్ ఇస్తారని ప్రచారం నడిచింది. కానీ అది వర్కౌట్ కాలేదు. అందుకే ఈసారి తప్పకుండా టిడిపికి ఒక గవర్నర్ పోస్ట్ ఇచ్చేందుకు కేంద్ర పెద్దలు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే బీసీలకు లేదా ఎస్సీలకు ఆ పదవి ఆఫర్ చేస్తారని తెలుస్తోంది. క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన అశోక్ గజపతిరాజు టిడిపి ఆవిర్భావం నుంచి సేవలు అందిస్తూ వచ్చారు. మొన్నటి ఎన్నికల్లో క్రియాశీలక రాజకీయాలకు దూరమయ్యారు. అందుకే ఆయనకు గవర్నర్ పదవితో గౌరవప్రదమైన పదవీ విరమణ లభించినట్లు అవుతుంది.

సీనియర్లకు ఛాన్స్..

అయితే ఇప్పుడు గవర్నర్ పోస్ట్ కోసం ఇద్దరు నేతల మధ్య గట్టి పోటీ నెలకొని ఉంది. బీసీ సామాజిక వర్గానికి ఇవ్వాలనుకుంటే యనమల రామకృష్ణుడు వైపు చంద్రబాబు మొగ్గుచూపే అవకాశం ఉంది. అయితే యనమల రామకృష్ణుడు రాజ్యసభ పదవి పై ఆశలు పెట్టుకున్నారు. ఆపై కేంద్ర క్యాబినెట్లో ఒక ఛాన్స్ కోసం ఆయన ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రమంత్రిగా, స్పీకర్ గా సేవలందించిన ఆయన కేంద్ర రాజకీయాలు లోటు. అందుకే ఆయన గవర్నర్ కంటే కేంద్రమంత్రి పై మోజు పెంచుకున్నారు. మరోవైపు మాజీ డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తిని గవర్నర్ పోస్ట్ కు ఎంపిక చేస్తే బాగుంటుందన్న అభిప్రాయం ఉంది. ఎందుకంటే ఆయన క్రియాశీలక రాజకీయాలకు దూరమయ్యారు.

అనకాపల్లి ఎన్టీఆర్ హస్పిటల్ లో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆకస్మిక తనిఖీ

అనకాపల్లి ప్రతినిధి, మే 27 (మనసు లో మాట):

అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా హస్పిటల్ లో బుధవారం శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆకస్మిక తనిఖీ లు చేపట్టి గర్భిణీలు, బాలింతలు, చంటి పిల్లలు బాగోగులు అడిగి తెలుసుకున్నారు.
ఎండ వేడిమికి ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని, వీరందరిని 3 ఫ్లోర్ నుంచి 2 ఫ్లోర్ కి మార్చాలని ఆదికారులకు సూచించారు. ఎస్.ఎన్.సి.యు చిన్నపిల్లల వార్డు కు నూతన ఎయిర్ కండిషన్స్ అమర్చాలన్నారు. జిల్లా హాస్పిటల్ లో పేషెంట్లు తాకిడి అధికమయింది. ఇక్కడున్న డిఎం అండ్ హెచ్ఓ ఆఫీస్ ను ఖాళీ చేయించి ఆ బ్లాకుని కూడా వినియోగం లోకి తీసుకురావాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ కి ఆదేశాలిచ్చారు. పేషెంట్స్ ల ట్రీట్మెంట్ వివరాలు , సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్పిటల్ మెయింటినెన్స్, హాస్పటల్లో, ఆపరేషన్ థియేటర్లో నిర్వహిస్తున్న పరిశుభ్రతను పరిశీలించారు. ఈ హాస్పిటల్ కి వచ్చే పేషెంట్స్ కి మెరుగైన వైద్యం అందించాలని, మందులు కొరత ఉండరాదని, పరిశుభ్రత పాటించాలని, ఇలాంటి విషయాలో ఉపేక్షించేది లేదని డాక్టర్లు కు ఎమ్మెల్యే రామకృష్ణ సున్నితంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎన్టీఆర్ హస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఆళ్ళ రామచంద్రరావు, హస్పిటల్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ రంగం లో మహిళకు ప్రాధాన్యత

- టీడీపీ లో 33 శాతం సీట్లు
- మహానాడులో ప్రకటించిన నారా లోకేష్
- ధన్యవాదాలు తెలిపిన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

పలాస,మే 27 మనసులో మాట

తెలుగుదేశం పార్టీలో మహిళలకు ప్రత్యేక స్థానం కల్పిస్తున్నారని, రాజకీయ రంగంలో మహిళలను ప్రోత్సహిస్తున్నారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు . మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మహానాడులో ఆ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ రాజకీయాల్లో మహిళలు అనే అంశంపై మాట్లాడుతూ పార్లమెంట్లో ఇటీవల మహిళా బిల్లు వీగిపోయినప్పటికీ టిడిపి మాత్రం మహిళలకు 33% రాజకీయాల్లో చోటు కల్పిస్తుందని ప్రకటించారు. దీంతో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆది నుంచి రాజకీయరంగంలో మహిళలకు ఎనలేని ప్రోత్సాహం అందిస్తున్నారని, ఓ మహిళను శాసనసభాపతిగా ఎన్నుకున్న ఘనత టిడిపిదని గుర్తు చేశారు.టిడిపి ఆవిర్భావం నుంచి నేటి వరకు అదే ఒరవడిని కొనసాగిస్తూ మహిళల్లో రాజకీయ చైతన్యాన్ని రగులుస్తున్నారని కొనియాడారు, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కూడా మహిళలకు పెద్దపీట వేశారని మంత్రులుగా మహిళలు పనిచేస్తుండడం ఇందుకు నిదర్శనం అన్నారు. మరోవైపు పార్టీ కమిటీల్లో కూడా మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్నారని కితాబునిచ్చారు.

రహదారి సమస్య పరిష్కారం చేయండి సార్...

కొయ్యూరు మే 27 (మనసులో మాట):

అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలోని కిష్టారం నుండి అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలోని సమ్మచింత వరకు గల ప్రధాన రహదారి పూర్తిగా పాడైపోయి గుంతలమయంగా మారింది. రెండు జిల్లాలను కలుపుతూ సాగే ఈ మార్గంలో నిత్యం వందలాది మంది ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రయాణం సాగిస్తున్నారు. తమ రహదారి సమస్యను వెంటనే పరిష్కరించాలని కిష్టారం, ఆడాకుల గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమ్మచింత గ్రామానికి సమీపంలో ఉన్న ఒక వంతెన అత్యంత ఇరుకుగా ఉండటంతో నాలుగు చక్రాల వాహనాలు సైతం వెళ్లడానికి వీల్లేని పరిస్థితి నెలకొంది. పాత మార్గం మూతపడటంతో.. ఇప్పుడు అందుబాటులో ఉన్న సమ్మచింత ఇరుకు వంతెనను వెడల్పు చేయడమే ఏకైక ప్రత్యామ్నాయ మార్గమని పేర్కొంటున్నారు. ఈ ఇరుకైన వంతెనను వెడల్పు చేసి, ఈ కొత్త రహదారి మార్గం ద్వారానే బస్సును తిరిగి ఆడాకుల గ్రామం వరకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని టీడీపీ, జనసేన నాయకులు దివాణం, కూడా బ్రహ్మాజీ, ఆకుల రాజబాబు, లంకా లోవరాజు, పీఎసిఎస్ డైరక్టర్ కూనిశెట్టి జోగారావు,చినబాబులు, సాగర లోవరాజులతో పాటు గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, యుద్ధప్రాతిపదికన రహదారి మరమ్మతులు చేపట్టడంతో పాటు వంతెనను వెడల్పు చేసి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని రెండు మండలాల సరిహద్దు గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పార్వతీపురం లో ఘనంగా మహానాడు

కనుల పండువగా వేడుకలు

పార్వతీపురం మనసులో మాట, మే 27 :

తెలుగుదేశం పార్టీకి ప్రతిష్టాత్మకమైన మహానాడు2026 వేడుకలను పార్వతీపురం నియోజకవర్గంలోని 11 క్లస్టర్లలో అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలిపారు. పార్వతీపురంలో జరిగిన మహానాడు కార్యక్రమాలను పార్టీ పరిశీలకుడు కోరాడ రాజబాబుతో కలిసి ప్రారంభించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని మహానాడు వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలుగు జాతికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన మహత్తర సందర్భంగా మహానాడును అభివర్ణించారు.

ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు పొదుపు చర్యల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్లలో మహానాడు వేడుకలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేస్తారని పేర్కొన్నారు.

పార్వతీపురం నియోజకవర్గంలోని 11 క్లస్టర్లలో ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణుల సమక్షంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాలు కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమాలు పార్టీ కార్యకర్తలకు మరింత స్ఫూర్తినిస్తూ, భవిష్యత్ కార్యాచరణకు మార్గనిర్దేశం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

11 క్లస్టర్లలో ఘనంగా తెలుగుదేశం పండుగ

: ఎమ్మెల్యే విజయ్ చంద్ర

పార్వతీపురం మనసులో మాట, మే 27 :

తెలుగుదేశం పార్టీకి ప్రతిష్టాత్మకమైన మహానాడు2026 వేడుకలను పార్వతీపురం నియోజకవర్గంలోని 11 క్లస్టర్లలో అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలిపారు. పార్వతీపురంలో జరిగిన మహానాడు కార్యక్రమాలను పార్టీ పరిశీలకుడు కోరాడ రాజబాబుతో కలిసి ప్రారంభించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని మహానాడు వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలుగు జాతికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన మహత్తర సందర్భంగా మహానాడును అభివర్ణించారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు పొదుపు చర్యల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్లలో మహానాడు వేడుకలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేస్తారని పేర్కొన్నారు.

పార్వతీపురం నియోజకవర్గంలోని 11 క్లస్టర్లలో ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణుల సమక్షంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాలు కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమాలు పార్టీ కార్యకర్తలకు మరింత స్ఫూర్తినిస్తూ, భవిష్యత్ కార్యాచరణకు మార్గనిర్దేశం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

హెచ్పీసీఎల్ లో గత కొద్దిరోజుల క్రితం అగ్నిప్రమాదం.....

- అర్ధరాత్రి మూడు గంటలకు....
- రఫ్ విభాగంలో... పి ఆర్ -1 యూనిట్ లో
- లక్షాలు విలువ చేసే కేబుల్స్ దగ్ధం...
- ప్రమాదాన్ని గోప్యంగా ఉంచిన యాజమాన్యం.....

మల్కాపురం: మే 26 : (మనసులో మాట)

పారిశ్రామిక ప్రాంతంలో అతి ముఖ్యమైన అతి పెద్ద పరిశ్రమ అయినటువంటి (హెచ్పీసీఎల్) హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ఈ కర్మాగారంలో యాజమాన్య నిర్లక్ష్య వైఖరికి గతంలో అనేకమైన అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్న సంగతి అందరికీ తెలిసినదే.

గత శనివారం జరిగిన ప్రమాదం....

గత శనివారం తెల్లవారి జామున మూడు గంటలకు రఫ్ ప్రాజెక్టులో, పి ఆర్1(పైప్ రాక్) విభాగంలో కొన్ని లక్షల రూపాయలు విలువ చేసే ఇన్సులేషన్ కేబుల్స్ అగ్నిప్రమాదానికి దగ్ధమైనట్లు సమాచారం. అయితే ఈ విషయాన్ని హెచ్పీసీఎల్ యాజమాన్యం, గోప్యంగా ఉంచినట్లు తెలుస్తోంది.

సరైన వేతనం రావడం లేదని ఉపాధి కూలీల నిరసన

గొలుగొండ,మే27,(మనసులో మాట):

గొలుగొండ మండలం పాకలపాడు గ్రామంలో ఉపాధి కూలీల నిరసన వ్యక్తం చేశారు.బుధవారం నాడు చెరువు పనికి వెళ్లిన కూలీలు అంతా ఒక చోటచేరి తమ సమస్యలు ఆవేదనతో చెప్పారు. రోజూ పనిచేసినప్పటికీ కూలీలకు సరైన వేతనం పడలేదని అలాగే కూలీలకు అందరికీ కూడా మస్టర్లు సరిగా పడలేదనిఆన్లైన్ విధానం వలన ఇబ్బందులుఎదుర్కొంటున్నామని కూలీలు పనిచేయకుండా నిరసన తెలియజేస్తున్నారు. పనికి తగ్గ వేతనం రాలేదని పనిచేసిన చోట కాకుండా వేరే ఒక చోట వారికి కూలి వేయడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వ్యక్తం చేశారు. ఈ సమస్యలను గుర్తించి అధికారులు తమ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

సైన్స్ విద్యతో సమాజంలో మార్పు తీసుకురావాలి

- ఉపాధ్యాయులు సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి

పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 27:

ఉపాధ్యాయులు తమ బాధ్యతలను కేవలం తరగతి గదులకే పరిమితం చేయకుండా సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే దిశగా ముందుకు సాగాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి అన్నారు. సైన్స్ ఉపాధ్యాయులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన ప్రేరణాత్మకంగా మాట్లాడారు. నేటి డిజిటల్ యుగంలో ఉపాధ్యాయులకు ఎన్నో సాంకేతిక వనరులు అందుబాటులో ఉన్నాయని, యూట్యూబ్, డిజిటల్ స్క్రీన్స్, 3డీ యానిమేషన్స్ వంటి ఆధునిక సాధనాలతో విద్యార్థులకు సైన్స్ పాఠాలను మరింత సులభంగా, ఆసక్తికరంగా బోధించే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల్లో కొత్త ఆలోచనలు, సృజనాత్మకతను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్ శాస్త్రవేత్తలను తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు సమాజంలో మూఢనమ్మకాల నిర్మూలనలో కీలక పాత్ర పోషించాలని, శాస్త్రీయ అవగాహన పెంపొందించడంలో ముందుండాలని సూచించారు. ఉద్యోగం అంటే కేవలం విధులు నిర్వర్తించడం మాత్రమే కాకుండా సమాజానికి ఉపయోగపడేలా పనిచేయడమని చెప్పారు. నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆదేశాల కోసం ఎదురుచూడకుండా ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా పాఠశాలల్లో కిచెన్ గార్డెన్స్, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. విద్యార్థులలో ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యత పెంపొందించే కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. సమాజం నేడు అనుభవిస్తున్న సాంకేతిక అభివృద్ధి వెనుక శాస్త్రవేత్తల అహర్నిశల కృషి ఉందని గుర్తుచేసిన కలెక్టర్, అదే స్ఫూర్తితో ఉపాధ్యాయులు కూడా సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీతో పాటు సైన్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ కె నాగేశ్వర్ పై బెదిరింపులు ఆపాలి

- **సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గని శెట్టి డిమాండ్,**

మునగపాక, మే 27, మనసులో మాట

ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ కె నాగేశ్వర్ పై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బెదిరింపులకు పాల్పడ్డాన్ని గని శెట్టి తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన మునగపాకలో మాట్లాడుతూ తక్షణమే ఆయన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నాగేశ్వర్ పై నమోదైన కేసుల్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ కు సిపిఎం సంఘీభావం ప్రకటిస్తుందని తెలిపారు. ప్రజాతంత్ర వాదిలంతా ఖండించాలని నాగేశ్వరకు అండగా నిలవాలని సిపిఎం కోరుతుందన్నారు. ఒక టీవీ చర్చిలో జగన్ గురించి పవన్ కళ్యాణ్ అమిత్ షా వద్ద ఆసక్తికర చర్చ జరిగిందని మాట్లాడిన విషయాలపై కొద్ది రోజులుగా వివాదం కావడంతో ఆ వ్యాఖ్యలను నాగేశ్వర్ఉపసంహరించుకున్నారుజనసేన పార్టీదీన్ని కొనసాగించబోమని చెప్పి బహిరంగంగా ప్రకటించి రాష్ట్రంలో వివిధపోలీస్ స్టేషన్లో ప్రొఫెసర్ నాగేశ్వర్ పై ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించడం అప్రజ స్వామికి చర్య అన్నారు. రాజమండ్రిలో జనసేన కార్యకర్తలతో జరిగిన మీటింగ్లో ఈ విషయంపై పవన్ కళ్యాణ్ మాటలు మరింత రెచ్చగొట్టే రాజకీయంగా సిద్ధమైనట్లు తెలుస్తుందని అన్నారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ ఉద్దేశించి కర్మ ఎవర్ని వదిలిపెట్టదు అని బెదిరించే పద్ధతుల్లోపవన్ కళ్యాణ్ మాటలాడటం అత్యంత దుర్మార్గం అన్నారు. బావ ప్రకటన స్వేచ్ఛకు అత్యంత ప్రమాదకరమైన సంకేతాలను పవన్ కళ్యాణ్ విడుదల చేయడం అన్యాయం అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక ఆందోళనలు పోరాటాలను ప్రకటనలు ఇచ్చి నేడు అధికారపక్షం కావడంతో బెదిరింపులకు పాల్పడడం తగదు వెంటనే కేసులను ఉపసంహరించుకోవడంతో పాటు తమ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కుటమి ప్రభుత్వం ప్రత్యేకించి ముఖ్యమంత్రి వివరణ ఇవ్వాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

మునగపాక మండలంలో అట్టహాసంగా ప్రారంభమైన మహానాడు వేడుకలు

- **జెండా ఆవిష్కరణలో పాల్గొన్న జిల్లా పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, ఎలమంచిలి నియోజకవర్గం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు**

మునగపాక, మే 27, మనసులో మాట

రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా జరిగే మహానాడుకు వేడుకల్లో భాగంగా మునగపాక క్లస్టర్ 6, ఏడు లో హైబ్రిడ్ విధానంలో మహానాడు వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, ఎలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. క్లస్టర్ సిక్స్ లో అంచనాలకు మించి పార్టీ శ్రేణులు తరలి రావడంతో చాలామంది బయటనే ఉండిపోయారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి యువ నాయకుడు కర్రీ సాయి కృష్ణ, మహిళా నాయకురాలు ఆడారి మంజు, భీమరశెట్టి శ్రీనివాసరావు, డొక్కా నాగభూషణం పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర కార్యాలయం నుండి ప్రసారమయ్యే పార్టీ నేతల ప్రసంగాలను పార్టీ శ్రేణులు ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఎండను సైతం లెక్కచేయకుండా సుమారు 20 కిలోమీటర్ల దూరం నుండి కార్యకర్తలు, మహిళలు, వృద్ధులు సైతం మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఎలమంచిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి ప్రగడనాగేశ్వరరావు తో ఫోటోలు దిగడానికి పోటీపడ్డారు. క్లస్టర్ ఇన్చార్జ్ కాండ్రేగుల శంకర్ ఆధ్వర్యంలో హాజరైన వెయ్యి మంది పార్టీ కార్యకర్తలకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులతో పాటు శ్రీశైల దేవస్థానం బోర్డు డైరెక్టర్ బిల ప్రవంతి, విశాఖపట్నం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం డైరెక్టర్ కడియం అనురాధ, టిడిపి నేతలు కే రాజశేఖర్, దాడి శివ, పెంటకోట శ్రీరామ్మూర్తి, దొడ్డి పాలు శ్రీను, దొడ్డి సాంబశివ, సూరిశెట్టి రాము, విల్లురి నూక నరసింహారావు, బొడ్డేడ ప్రసాద్ పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాంబిల్లిలో టిడిపి మహానాడు వేడుకలు కన్నుల పండువగా

రాంబిల్లి మే 27 మనసులో మాట:

అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలో తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు హైబ్రిడ్ విధానంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.

మండల టిడిపి అధ్యక్షులు లాలం భరత్ ఆధ్వర్యంలో లాలం కోడూరులో నిర్వహించిన మహానాడు కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సభా ప్రాంగణంలో భారీ ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసి, కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ప్రత్యక్ష ప్రసారమవుతున్న మహానాడు కార్యక్రమాన్ని కార్యకర్తలు వీక్షించేలా సకల సదుపాయాలు కల్పించారు.

పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపేలా, గ్రామ స్థాయి నుంచి నాయకత్వం వరకు ఐక్యతను చాటేలా కార్యక్రమం సాగింది. మహానాడు ప్రాంగణం పసుపు జెండాలతో కళకళలాడగా, కార్యకర్తల నినాదాలతో ప్రాంతం మార్మోగింది. పార్టీ బలోపేతమే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక భోజన ఏర్పాట్లు చేసి ఆతిథ్యాన్ని చాటుకున్నారు. క్రమశిక్షణతో, సమన్వయంతో నిర్వహించిన ఈ మహానాడు వేడుకలు ఇతర మండలాలకు ఆదర్శంగా నిలిచాయని పలువురు నాయకులు ప్రశంసించారు.

రాంబిల్లి మండలంలో నిర్వహించిన ఈ మహానాడు వేడుకలు టిడిపి శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, పార్టీ విజయ లక్ష్యాలకు మరింత బలాన్ని చ్చేలా కార్యకర్తలు అభిప్రాయపడ్డారు.

ఎండల మంట.. నేలబావుల్లో యువత ఈతలు

- **ప్రమాదాన్ని ఆహ్వానిస్తున్న నిర్లక్ష్యం**
- **కరెంటు కోతలతో ఇళ్ల నుంచి పొలాల బాట**

రాంబిల్లి మే 27 మనసులో మాట

అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలో మండుతున్న ఎండలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతుండటంతో యువకులు, విద్యార్థులు చల్లదనం కోసం ఊరికి దూరంగా ఉన్న పొలాల మధ్య నేలబావులను ఆశ్రయిస్తున్నారు. మధ్యాహ్నం సమయాల్లో గుంపులుగా వెళ్లి బావుల్లో ఈతలు కొడుతూ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

గ్రామాలకు దూరంగా, నిర్మానుష్య ప్రాంతాల్లో ఉన్న ఈ నేలబావుల్లో ప్రమాదం జరిగితే వెంటనే కాపాడే పరిస్థితి లేదని గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లోతైన బావులు, జారుడు గట్లు, నీటి మట్టం మార్పులు ఎప్పుడైనా విషాదానికి దారితీయొచ్చని హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ ఎండ తీవ్రతను తట్టుకోలేక విద్యార్థులు వెనక్కి తగ్గడం లేదు.

"అటు వెళ్లొద్దు.. ప్రమాదం జరుగుతుంది" అంటూ తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పలుమార్లు మందలించినా యువత వినిపించుకోని పరిస్థితి నెలకొంది. గతంలో జరిగిన ప్రమాదాలను గుర్తు చేస్తూ జాగ్రత్తలు చెబుతున్నా, వేడి నుంచి ఉపశమనం కోసం బావుల బాట పడుతున్నారు.

ఇదిలా ఉండగా మండలంలో విద్యుత్ సరఫరా కూడా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. ఎప్పుడు కరెంటు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొనడంతో ఇళ్లలో ఉండలేక చాలామంది బయటకు వెళ్లాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. విద్యుత్ అంతరాయాలపై అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు.

మునగపాక లో పట్ట పగలే విద్యుత్ వెలుగులు

మునగపాక, మే 27, మనసులో మాట

మండల కేంద్రం మునగపాక మెయిన్ రోడ్ లో పట్టపగలే విద్యుత్తు కాంతులు వెదజల్లుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్తు డిమాండ్ పెరిగి కోతలు విధిస్తుంటే మండల కేంద్రం మునగపాక లో మాత్రం విద్యుత్ అధికారులు మాత్రం పట్టపగలే విద్యుత్ సరఫరా చేస్తున్నారు. అనకాపల్లి పూడిమడక మెయిన్ రోడ్ లో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో విద్యుత్ వెలుగులు ప్రజలకు కాంతులను ఇస్తున్నాయి. రాత్రి పూట కరెంటు కోతతో ప్రజల ఇబ్బందులు గురవుతుంటే పగలు మాత్రం అధికారులు నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ వెలుగులు కనిపిస్తున్నాయి. అలాగే మూలపేట నుండి అనకాపల్లి కి వెళ్లే రోడ్డులో విద్యుత్తును యధాతధంగా సరఫరా చేస్తూ పగటిపూట కూడా విద్యుత్తును దుర్వినియోగం చేస్తున్నారు.

ఖైదీ లకు న్యాయం చేయడమే ధ్యేయం

- **పార్వతీపురం సబ్ జైలులో న్యాయ సేవా శిబిరం ప్రారంభం**

పార్వతీపురం మనసులో మాట , మే 27:

జైలులో ఉన్న ముద్దాయిలకు సకాలంలో ఉచిత న్యాయ సహాయం అందించి, వారి హక్కులపై అవగాహన కల్పించడం ప్రతి న్యాయ సేవా సంస్థ బాధ్యత అని రెండవ జిల్లా అదనపు న్యాయమూర్తి, మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు ఎం. మాధురి అన్నారు. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనల మేరకు బుధవారం పార్వతీపురం సబ్ జైలులో ఏర్పాటు చేసిన న్యాయ సేవా శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జైలులో ఉన్న ఖైదీలు, వారి కుటుంబ సభ్యులు, బంధువులకు అవసరమైన న్యాయ సేవలు, ప్రభుత్వ పథకాలపై మార్గనిర్దేశం చేసేందుకు ప్రత్యేకంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిబిరంలో ప్యానల్ న్యాయవాది, పారా లీగల్ వాలంటీర్ సేవలు అందుబాటులో ఉంటాయని, ప్రతి ఒక్కరూ వాటిని వినియోగించుకోవాలని సూచించారు.

అనంతరం సబ్ జైలును సందర్శించిన ఆమె ఖైదీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రిమాండ్‌లో ఉన్న ప్రతి ముద్దాయికి ఉచిత న్యాయ సహాయం అందించడం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. ఎవరూ న్యాయవాది లేకుండా ఉండకూడదని, అవసరమైతే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. ఖైదీల పట్ల ఎటువంటి వివక్ష చూపరాదని, అలాంటి ఘటనలు చోటుచేసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జైలులో కొనసాగుతున్న లీగల్ ఎయిడ్ క్లినిక్‌ల పనితీరును పరిశీలించి, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు నిర్వహిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జైలు వంటగది, భోజనశాల, స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసిన ఆమె ఆహార పదార్థాలను పరిశుభ్రంగా నిల్వ ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఖైదీలు నేరప్రవృత్తిని విడనాడి సమాజంలో మంచి పౌరులుగా మారాలని హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో పార్వతీపురం సబ్ జైల్ సూపరింటెండెంట్ జి. రాము, ప్యానల్ న్యాయవాది టి. జోగారావు, పారా లీగల్ వాలంటీర్ బి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ బిజేపి మండల సమన్వయ సమావేశం

- **బూత్ లెవల్ ఏజెంట్ల నియామకం పత్రాలు అందజేసిన కేఎన్ఆర్**

గాజువాక (మనసులోమాట)మే 27

గాజువాక నియోజకవర్గం పాతగాజువాక మండలం ఎల్.వి నగర్ లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) మండల కోఆర్డినేషన్ మీటింగ్ మండల అధ్యక్షురాలు శ్రీమతి దీనంకొండ పావని అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక నియోజకవర్గం బి ఎల్ ఏ 1 కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కమిటీ సభ్యులు బూత్ లెవల్ ఏజెంట్లను వెంటనే నియమించాలని కోరారు. జూన్ నెల రెండవ తేదీన వారికి తహసీల్దారు కార్యాలయంలో సర్ పై శిక్షణ తరగతులు ఉంటాయని అన్నారు. జూన్ 15 నుండి జూలై 14 వరకు ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు నమోదు, దొంగను గుర్తించి తొలగించడం వంటి పనులు చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా పెదగంట్యాడ మండలం అధ్యక్షురాలు కొంకి వరలక్ష్మి అధ్యక్షతన ముసలినాయుడుపాలెం మండల పార్టీ కార్యాలయం సర్ పై సమావేశం జరిగింది. అనంతరం పలువురికి బూత్ లెవెల్ ఏజెంట్లుగా నియమిస్తూ నియామక పత్రాలను కేఎన్ఆర్ అందజేసారు. కార్యక్రమంలో సర్ గాజువాక నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు జిల్లా ఉపాధ్యక్షులు దీనంకొండ కృష్ణంరాజు జిల్లా మీడియా పేనలిస్ట్ గూటూరు శంకరరావు , కిలాని ముసలయ్య ,జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి బొత్స జగదీష్ , కిలాని వరలక్ష్మి,కృష్ణవేణి, మంగ తదితరులు పాల్గొన్నారు.

గోకివాడలో మెరిసిన ప్రతిభ

పదో తరగతిలో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు ఘన సత్కారం

రాంబిల్లి మే 27 మనసులో మాట

అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం గోకివాడ గ్రామంలో మంగళవారం నిర్వహించిన అభినందన సభ ఆదర్శంగా నిలిచింది. గోకివాడ పంచాయతీ పరిధిలో పదో తరగతి పరీక్షల్లో 500కు పైగా మార్కులు సాధించిన ఎనిమిది మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను "మాస్టర్ యూత్" ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శారద వెంకట సూర్యనారాయణ విద్యార్థులకు మెడల్స్, మెమెంటోలు, శాలువాలు అందజేసి ఒక్కొక్కరికి రూ.1000 నగదు ప్రోత్సాహక బహుమతిని అందించారు. విద్య ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు.

పదో తరగతి ఫలితాల్లో జిల్లా స్థాయిలో మూడో ర్యాంక్ సాధించిన పక్కుర్తి తారకేష్ 591 మార్కులు సాధించి గోకివాడ పంచాయతీకి కీర్తి తీసుకురావడం విశేషంగా నిలిచింది. గ్రామ ప్రజలు తారకేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే గోకివాడ గ్రామానికి చెందిన ఆర్మీ రిటైర్డ్ సైనికుడు ఎస్. కొండలరావును గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. దేశ సేవలో ఆయన చేసిన కృషిని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అల్లవరపు బాబ్జీ, దిమిలి బ్యాంకు ప్రెసిడెంట్ పొట్నూరు శివశంకర్, గ్రామ పెద్దలు సేనాపతి సూరిబాబు, గోవిందరావు, నందవరపు రాఘవరావు పాల్గొన్నారు. అలాగే మాస్టర్ యూత్ సభ్యులు డి. నాగేశ్వరరావు, కిరణ్, శ్రీను, వెంకట అప్పారావు, నరేష్, భాస్కర్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి

: కాంగ్రెస్ పార్టీ డిమాండ్

పార్వతీపురం మనసులో మాట, మే 27:

పార్వతీపురం నియోజకవర్గం హెడ్ క్వార్టర్స్ లో జిల్లా కలెక్టర్ ఆఫీస్ ప్రక్కన ఉన్న ఐటీడీఏ పెట్రోల్ బంకు వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు పెంచిన పెట్రోల్, డీజిల్ మరియు గ్యాస్ ధరలు తగ్గించాలని ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన నినాదాలు చేశారు ఈ సందర్భంగా పార్వతీపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బత్తిన మోహన్ మాట్లాడుతూ ఎన్డీఏ పాలనలో సామాన్యుడు బతికే పరిస్థితి లేదని, ఈ నెలలో నాలుగోసారి పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం చాలా దారుణమని వాపోయారు పెంచిన ధరలను తక్షణమే తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీపెట్రో ధరల పై నిరసన కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొక్కాపు వెంకటరమణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు, పార్వతీపురం మన్యం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలక రంజిత్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ సత్యం నాయుడు, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మర్రపు తిరుపతిరావు, యువజన విభాగం నాయకులు మామిడి చంద్ర కుమార్, గొట్టాపు రమేష్ తదితరులు పాల్గొన్నారు

29న విశాఖ కోఆప్ బ్యాంకు రాజాం శాఖ సభ్యుల సమావేశం

రాజాం(మనసులో మాట) :

స్థానిక విశాఖ కోపరేటివ్ బ్యాంకు(వి.సి.బి.ఎల్) సభ్యుల సాధారణ సమావేశం ఈనెల 29న ఉదయం 10గంటలకు బ్యాంకుకు సమీపంలో ఉన్న సూర్య దుర్గ కళ్యాణ మండపంలో జరుగుతుంది.ఈ విషయాన్ని బ్రాంచి మేనేజర్ ఎం.దీప్తి, డెప్యూటీ మేనేజర్ కె.మీనాక్షి తెలిపారు .ఈ సమావేశంలో డైరెక్టర్ కందాపు ప్రసాదరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.రామకృష్ణారావు, జోనల్ మేనేజర్ సి.హెచ్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొంటారు. అంచేత సభ్యులంతా సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దీప్తి, మీనాక్షి కోరారు.

ఘనంగా ప్రారంభమైన మే 27, 28 తేదీల్లో 85 79 క్లస్టర్ వన్ హైబ్రిడ్ మహానాడు సమావేశం

గాజువాక (మనసులోమాట)మే 26

జీవీఎంసీ 79 85 క్లస్టర్ వన్ హైబ్రిడ్ మహానాడు సమావేశం ఎదురుగా ఉన్న నేహా కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా ప్రారంభమైంది, హాల్ ఎదురుగా టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు టిడిపి జండా వందనం చేయడం జరిగింది, అనంతరం హాల్లో టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర టిడిపి జాతీయ పార్టీ ఆఫీసులో జరిగే మహానాడు సమావేశంలో జాతీయ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్ల శ్రీనివాసరావు టిడిపి బ్యూరో సభ్యులు కమిటీ సభ్యుడు ప్రసంగాలను ఎల్ ఈడి స్క్రీన్ ద్వారా జూమ్ మీటింగ్లో పాల్గొనడం జరిగినది . 79 85 టిడిపి నాయకులు ఇల్లపు ప్రసాదు కర్రి దశంద్ర కరణం జగదీష్ కర్రీ అప్పలరాజు గళ్ళ రుద్రకుమార్ టి ఎన్ టి సి నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ కొర్రయ నాగార్జున సింగిడి సింహాచలం జి కనక భవాని జిసత్యవతిగీత, అన్నపూర్ణ, పద్మ, శిరీష, అనిత, 79 85 క్లస్టర్ నాయకులు పాల్గొన్నారు.

కోటపాలెంలో అర్ధరాత్రిఅగ్ని ప్రమాదం

- **నాలుగిళ్లు దగ్ధం.**
- **బాధితులను పరామర్శించిన పిన్నింటి సాయి**

ఎచ్చర్ల, ఏప్రిల్ 27, (మనసులో మాట):

రణస్థలం మండలం, కోటపాలెంలో అర్ధరాత్రి అగ్ని ప్రమాద ఘటనలో గ్రామానికి చెందిన కాకర ఎరకయ్య, కాకర సీతారాములు, కాకర లక్ష్మణరావు, కాకర అశీరయ్యల ఇల్లు పూర్తిగా దగ్ధమైనవి. ఈ సంగతి తెలిసిన వెంటనే శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలికలు & ఎచ్చెర్ల నియోజకవర్గం వైసీపీ నాయకులు పిన్నింటి సాయికుమార్ బాదిత కుటుంబాలను పరామర్శించి వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చి, తక్షణమే ఇల్లు మంజూరు చేసే విధంగా ఎమ్మార్వోతో మాట్లాడారు. వారికి బియ్యం, బట్టలు పంపిణీ చేసి వారిని ఆదుకున్నారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ టొంపల సీతారాం, ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు మహంతి చిన రామునాయుడు, జే సి ఎస్ కన్వీనర్ చిల్ల వెంకట రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సుంకరి కిషోర్ కుమార్,మాజీ సర్పంచ్ గొర్లె జగదీష్,మహంతి పెద రామునాయుడు, జోగ శ్రీనివాసరావు,యర్రబోలు నాగరాజు, గొర్లె అప్పలనాయుడు, కాగిత శ్రీను, సుంకర సురేష్,టెలీకామ్ మాజీ డైరెక్టర్ బడి రాంబాబు,దుంగ అప్పారావు, వైసిపి సీనియర్ నాయకులు మహంతి సత్యం తదితరులు పాల్గొన్నారు.

గాజువాక లో ఘనంగా ప్రారంభమైన మహానాడు

గాజువాక (మనసులోమాట)మే 27

గాజువాక నియోజకవర్గం, 75వ వార్డు క్లస్టర్ పరిధిలో,జీవీఎంసీ కళ్యాణ మండపంలో మహానాడు 2026 ఘనంగా 75 వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి సభాఅధ్యక్షులు గా క్లస్టర్ 6 ఇంచార్జి ఉరుకూటి అప్పలరాజు, ముఖ్య అతిథిలు గా 75వ వార్డు మాజీ కార్పొరేటర్ పులి లక్ష్మీబాయిరమణా రెడ్డి , విశాఖ జిల్లా తెలుగుయువత ప్రధానకార్యదర్శి, ఏ పి జి &బి సి డైరెక్టర్ మొల్లి పెంటిరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వార్డు అధ్యక్ష, ప్రధానకార్యదర్శిలు నమ్మి అప్పారావు, ములకలపల్లి పెంటయ్య, నాయకులకు కార్యకర్తలకు స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో కార్యక్రమ పరిశీలకులు సగర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గుర్రం నూకరాజు , 75వ వార్డు నాయకులు, గోక్యాడ ముత్యాలు, వంగలపూడి అప్పలరాజు, మొల్లి రమణ బాబు, నంబరు పైడయ్య, పెద్దడా సోమినాయుడు, ఊరుకూటి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్ళు, అండిబోయిన నూకరాజు, అండిబోయిన రాము నాయుడు, కణితి సన్యాసమ్మ, పెద్దడా సరోజిని, నంబరు సింహాద్రి, నంబారు కనకరాజు, ముదిర్తి సాంబ, సిముసిరి శ్రీను, టీకేటి పెంటయ్య, టీకేటి అప్పారావు, టేకటి అప్పలరాజు, కడవల రమణ, సీరపు వెంకటరావు, నమ్మి పుష్పలత, కాకినాడ రాజు, దొమ్మేటి సోమినాయుడు, దొమ్మేటి కనకరాజు, నమ్మి రాము, మొల్లి శ్రీను, మొల్లి సోమునాయుడు, సాలీనా ఈశ్వరరావు, నక్కా గంగరాజు, మొల్లి సన్నీ, మొల్లి రమణ, మొల్లి అప్పలనాయుడు, బస అప్పలరెడ్డి, యలమంచిలి అప్పలనాయుడు, ఉరుకుటి వెంకట్రావు, కిలాడ అప్పన్న, పెద్ద సంఖ్యలో మహిళలు కార్యకర్తలు, తదితరలు పాల్గొన్నారు.

తీవ్ర ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి**

పార్వతీపురం మనసులో మాట , మే 27:

జిల్లాలో రానున్న ఐదు రోజుల పాటు తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి సూచించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ విడుదల చేసిన హీట్ ఇండెక్స్ ఫోర్‌కాస్ట్ అడ్వైజరీ ప్రకారం జిల్లాలోని 15 మండలాలు డేంజర్ కేటగిరీలో ఉన్నాయని తెలిపారు.

కురుపాం, గుమ్మలక్ష్మీపురం, సీతానగరం, సాలూరు, పాచిపెంట, మక్కువ, సీతంపేట, భామిని, కొమరాడ, వీరఘట్టం, బలిజిపేట, జియ్యమ్మవలస, పార్వతీపురం, గరుగుబిల్లి, పాలకొండ మండలాల్లో 41 డిగ్రీల సెల్సియస్ నుంచి 54 డిగ్రీల సెల్సియస్ వరకు హీట్ ఇండెక్స్ నమోదయ్యే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.

తగినంత నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణాలు తీసుకోవాలని, ఎండలో పనిచేసే వారు తల కప్పుకునే విధంగా రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

పార్టీ జెండా మోసిన వారికే గుర్తింపు..

కష్టపడిన కార్యకర్తలకే పదవులు... ఎమ్మెల్యే బోనెల

పార్వతీపురం (బలిజిపేట) మనసులో మాట మే 27:

తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే పార్టీ అధిష్టానం ఉన్నత పదవులు ఇచ్చి గౌరవిస్తుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. బుధవారం బలిజిపేట, బర్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించిన మినీ మహానాడు సభల్లో ఆయన కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.

పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడుతున్న కార్యకర్తలే నేడు కీలక పదవుల్లో కొనసాగుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యకర్తల త్యాగాలు, అంకితభావమే తెలుగుదేశం పార్టీ బలమని అన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమానికి అంబాసిడర్‌గా నిలుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. కేవలం 23 నెలల్లోనే రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి రప్పించి అభివృద్ధికి పెద్దపీట వేశారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పచ్చ జెండా రెపరెపలాడేలా గ్రామస్థాయి నుంచి ప్రతి కార్యకర్త ఇప్పటి నుంచే నడుంబిగించాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన "స్త్రీ శక్తి" పథకం మహిళల ఆర్థిక సాధికారతకు ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. మహిళల అభ్యున్నతి కోసం డ్వాక్రా వంటి పథకాలను తీసుకువచ్చిన ఘనత పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకే దక్కుతుందని గుర్తుచేశారు.

ఎన్టీఆర్ ఆశయాలనే మార్గదర్శకంగా తీసుకుని చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ రాష్ట్ర పురోగతికి బాటలు వేస్తున్నారని విజయ్ చంద్ర పేర్కొన్నారు.

మాదక ద్రవ్యాలతో యువత భవిష్యత్తు నాశనం

- తల్లిదండ్రుల హృదయాల్లో విషాదం.
- గంజాయి మత్తు కాదు విషం -విద్యార్థులకు హెచ్‌సీ జిలానీ స్ట్రాంగ్ వార్నింగ్.

పలాస మే 27 మనసులో మాట.

కళాశాలలో క్యాంపస్‌లను టార్గెట్ చేస్తూ విస్తరిస్తున్న డ్రగ్స్ మాఫియా టెక్కలి హెడ్ కానిస్టేబుల్ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలానీ అన్నారు.

యువత మత్తు పదార్థాల బారిన పడితే తిరిగి సాధారణ జీవితంలోకి రావడం కష్టమని, గంజాయి, హెరాయిన్, ఎండీఎంఏ వంటి డ్రగ్స్ యువత భవిష్యత్తును చీకటిలోకి నెట్టేస్తున్నాయని ,తల్లిదండ్రుల హృదయాల్లో విషాదం నింపుతుందని అని అన్నారు.

టెక్కలిలోని ఐతం (AITAM) కళాశాలలో ఎన్‌సీసీ టీమ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మోటివేషన్, అవగాహన సదస్సులో పాల్గొన్న హెచ్‌సీ జిలానీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

"ఈ రోజుల్లో సరదా, ఫ్రెండ్స్ ప్రెషర్, పార్టీ కల్చర్ పేరుతో డ్రగ్స్ అలవాటు పెరుగుతోంది. మొదట సరదాగా మొదలైన అలవాటు చివరకు ప్రాణాలనే తీస్తోంది" అంటూ హెచ్చరించారు.

యువతను టార్గెట్ చేస్తూ డ్రగ్స్ మాఫియా కొత్త మార్గాలు అన్వేషిస్తోందని, సోషల్ మీడియా, ఆన్‌లైన్ నెట్‌వర్క్‌లు, పార్టీల ద్వారా విద్యార్థులను మత్తు ప్రపంచంలోకి లాగుతున్నారని ఆన్నారు.

"ఒక్కసారి డ్రగ్స్‌కు బానిసైతే చదువు దెబ్బతింటుంది.. కుటుంబాలు ఛిన్నాభిన్నమవుతాయి.. ఆరోగ్యం క్షీణిస్తుంది.. చివరకు నేరాలకు పాల్పడే పరిస్థితి వస్తుంది" అని తెలిపారు.

గంజాయి, హెరాయిన్, ఎండీఎంఏ వంటి మత్తు పదార్థాలు శరీరాన్ని మాత్రమే కాదు.. మెదడును కూడా దెబ్బతీస్తాయని వివరించారు. డ్రగ్స్ కారణంగా యువతలో మానసిక ఆందోళనలు, డిప్రెషన్, కోపావేశాలు, హింసాత్మక ప్రవర్తన పెరుగుతోందన్నారు. కొంతమంది వ్యసనాల కారణంగా ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

"తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్న పిల్లలు చెడు వ్యసనాల బారిన పడితే వారి ఆశలు క్షణాల్లో కూలిపోతాయి. విద్యార్థులు తమ లక్ష్యాలను గుర్తుంచుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలి. జీవితాన్ని నిర్మించుకోవాల్సిన వయసులో మత్తుకు బానిసై భవిష్యత్తును పాడు చేసుకోవద్దు" అంటూ జిలానీ పిలుపునిచ్చారు.

రాంబిల్లిలో 'మహానాడు' వేడి.. మహిళా శక్తికి టీడీపీ పెద్దపీట

రాంబిల్లి మే 27 మనసులో మాట

తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాలు గ్రామస్థాయిలోనూ రాజకీయ ఉత్సాహాన్ని రగిలిస్తున్నాయి. రాంబిల్లి మండలం క్లస్టర్4 పరిధిలో నారాయణపురం కళ్యాణ మండపం జరిగిన మహానాడు సమావేశం మహిళల భారీ హాజరుతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాంబిల్లి మండల పార్టీ అధ్యక్షుడు లాలం భారత్ మాట్లాడుతూ.. "స్త్రీలకు సముచిత గౌరవం, రాజకీయ ప్రాధాన్యం ఇచ్చిన తొలి పార్టీ తెలుగుదేశమే" అని పేర్కొన్నారు. స్వర్గీయ N. T. Rama Rao మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించి చరిత్ర సృష్టించారని, అదే వారసత్వాన్ని కొనసాగిస్తూ నారా లోకేష్ మహానాడు వేదికగా మహిళలకు 33 శాతం రాజకీయ అవకాశాలు కల్పిస్తామని ప్రకటించడం శుభపరిణామమని అన్నారు.

ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి అందుకూరి ప్రసాద్‌తో పాటు కూటమి నాయకులు, మహిళా కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నర్సీపట్నంలో ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి

- ముఖ్యఅతిథిగా హాజరైన పిసిసి సభ్యుడు మీసాల సుబ్బన్న

నర్సీపట్నం రూరల్, మే 27, (మనసులో మాట) :

నర్సీపట్నం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నంగిన రమణ ఆధ్వర్యంలో భారతదేశపు తొలి ప్రధాని, ఆధునిక భారత రూపశిల్పి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 62వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యేస్ డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, పీసీసీ సభ్యుడు మీసాల సుబ్బన్న జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జవహర్లాల్ నెహ్రూ స్వాతంత్ర అనంతరం దాదాపు 17 సంవత్సరాల పాటు భారతదేశానికి తొలి ప్రధానిగా సేవలందించారన్నారు. ఆయన 1964 మే 27న గుండెపోటుతో తుదిశ్వాస విడిచారని, ప్రతి ఏటా ఈ రోజున దేశవ్యాప్తంగా రాజకీయ నాయకులు, ప్రముఖులు ఆయన సేవలను స్మరించుకుంటూ, నివాళులర్పించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. నెహ్రూ జయంతిని భారతదేశంలో బాలల దినోత్సవంగా జరుపుకోవడం విశేషం అన్నారు. గాంధీజీ పిలుపుమేరకు భారతదేశ స్వాతంత్రోద్యమంలో చేరి సహాయ నిరాకరణ, శాసనోల్లంఘన వంటి ఉద్యమాల్లో నెహ్రూ చురుకుగా పాల్గొన్నారన్నారు. స్వాతంత్ర పోరాటంలో దేశం కోసం 9 సంవత్సరాల కు పైగా జైలు శిక్ష అనుభవించిన దేశభక్తుడు నెహ్రూ అని కొనియాడారు. నెహ్రూ ప్రధానిగా ఉన్న కాలంలో ఆధునిక భారతదేశ నిర్మాణానికి పునాది వేశారని, భారీ పరిశ్రమలు, ఆనకట్టలు ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షుడు బొంతు రమణ, అధికారి చిన్నీలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కి ఘన స్వాగతం

గాజువాక (మనసులోమాట)మే 27

బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి విశాఖపట్నం విమానాశ్రయంలో బాజపా శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బిజేపి జిల్లా అధ్యక్షుడు పరశురాంరాజు ఆద్వర్యంలో రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగ రావు ,పొలిమేర శ్రీనివాస్ ,నాయకులు గూటూరు శంకరరావు , బొత్స జగదీష్, కృష్ణారెడ్డి ,సునీల్ , అనిల్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తిలో బిజేపి ప్రశిక్షణ తరగతుల్లో పాల్గొని, బెంగుళూరు విమానాశ్రయం నుండి ఇండిగో విమానంలో విశాఖ వచ్చిన ఆయన రోడ్డు మార్గంలో తన నివాసానికి చేరుకున్నారు.

మువ్వల నగేష్ కేసు ఐదేళ్లగా మిస్టరీ

- న్యాయం కోసం 700 రోజులుగా కన్నీటి దీక్ష.
- హామీ ఇచ్చి చేతులు దులుపుకున్నారు....
- ఇదేనా లోకేష్ మార్పు పాలన. సిబిఐ విచారణకు డిమాండ్. న్యాయం చేయకపోతే మత్స్యకార ఉద్యమం తప్పదు: సోదరుడు మేఘనాథ్.

పలాస మే 27 మనసులో మాట

"మహానాడు మా ప్రాంతంలో పెట్టుకుంటున్నారు సంతోషమే.. నా తమ్ముడి శవాన్ని న్యాయం కోసం 700 రోజులుగా కన్నీటి దీక్ష కు ఓదార్చి న్యాయం చేసే నేతలే కరువయ్యారని..మా ఓట్లతో గద్దెనెక్కి, మా శవాలపై మహానాడు చేస్తారా?" అంటూ మృతుడు మువ్వల నగేష్ సోదరుడు మువ్వల మేఘనాథ్ ఆవేదన వ్యక్తం చేశారు.

బుధవారం నువ్వలరేవులో ఆయన మీడియా తో మాట్లాడుతూ, "సామాన్యుడికి న్యాయం జరగనప్పుడు మహానాడు ఎందుకు? పండగలు ఎందుకు? చచ్చినోడి ఉసురు తగిలితే కుర్చీలు కదులుతాయి" అంటూ పాలకుల పై నిప్పుల చేరిగాడు.

శ్రీకాకుళం ఎచ్చెర్ల శివాని కాలేజీలో బీటెక్ చదువుతూ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన మత్స్యకార యువకుడు మువ్వల నగేష్ కేసు ఐదేళ్లుగా మిస్టరీగానే ఉంది. "2021లో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు 'న్యాయం చేస్తాం' అని చెప్పి చేతులు దులుపుకున్నారు. 2024లో ఎమ్మెల్యే గౌతు శిరీష మా గడప తొక్కి 'న్యాయం చేయకపోతే నా పేరు మార్చుకుంటా' అని శపథం చేశారు. మంత్రి లోకేష్ మాట ఇచ్చారు. రెండేళ్లు గడిచాయి.. ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఇదేనా మీరు చెప్పే ప్రజా పాలన? ఇదేనా లోకేష్ మార్క్ మార్పు?" అంటూ మేఘనాథ్ ఆవేదన వ్యక్తం చేశారు.

"గత ఎన్నికల్లో మా ఊరితో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి 4,000 ఓట్లు గంపగుత్తగా టీడీపీకి వేశాం. మా ఓట్లతో గెలిచి, మా నెత్తినే మహానాడు పెడుతున్నారు. మా తమ్ముడిని చంపినోడిని పట్టుకోలేరు కానీ, పండగ చేసుకోవడానికి మాత్రం సిగ్గుండదా?" అంటూ ఆవేదనతో గద్గద స్వరంతో ప్రశ్నించాడు.

ఈ కేసులో తమకు అండగా నిలిచింది దువ్వాడ శ్రీధర్ (బాబా) మాత్రమేనని మేఘనాథ్ స్పష్టం చేశాడు.

మువ్వల నగేష్ మృతి కేసులో పోలీసుల దర్యాప్తు నివేదిక ఇప్పటికీ బయటకు రాలేదు. బాధిత కుటుంబం సీబీఐ విచారణ కోరుతోంది. మహానాడు వేదికగా పాలకులు ఏం సమాధానం చెబుతారో వేచి చూడాలి ఆయన అన్నారు

అర్హత కలిగిన ఏ ఒక్కరి ఓటూ తొలగించం

- పకడ్బంధీగా, పారదర్శకంగా ఎస్ఐఆర్
- జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి

విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 27:

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా, అర్హత కలిగిన ఏ ఒక్కరి ఓటును తొలగించే ప్రసక్తే లేదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి స్పష్టం చేశారు. అత్యంత ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించడం, అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ ప్రత్యేక సవరణ ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను జిల్లాలో పక్కాగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రక్రియ పై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, ఇఆర్ఓలతో జిల్లా కలెక్టర్ ఒక కీలక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సర్‌లో భాగంగా చేపట్టాల్సిన విధులు, నిబంధనలను పవర్ పాయింట్ ద్వారా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఆదేశాల ప్రకారం జూలై 1, 2026 అర్హత తేదీగా ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం జూన్ 15 నుండి ప్రారంభం కానుందని తెలిపారు. 18 ఏళ్లు నిండిన, అర్హులైన కొత్త వారందరికీ ఓటు హక్కు కల్పించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 5 నుండి 14 వరకు శిక్షణ, ఫారాల ముద్రణ వంటి సన్నాహక కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. జూన్ 15 నుండి జూలై 14 వరకు బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు) జిల్లావ్యాప్తంగా ప్రతీ ఇంటికీ వెళ్లి ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నమోదు చెప్పారు. ఇదే సమయంలో కొత్త ఓటర్లనుంచి కూడా ధరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు. ఈ సర్వే ద్వారా ఓటర్ల జాబితాలో తప్పులను సరిదిద్దడం, మరణించిన వారి లేదా శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను తొలగించడం, కొత్త ఓటర్లను చేర్చడం వంటి పనులను నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపడతామన్నారు. 2001 ఓటర్ల జాబితాతో సరిపోల్చడం జరుగుతుందని చెప్పారు. సాధ్యమైనంతగా ఇకే కుటుంబం వారి ఓట్లన్నిటినీ ఒకే పోలింగ్ కేంద్రంలో వచ్చేటట్టు చూడాలని సూచించారు.

కార్మికుల హక్కులు కాలరాస్తే తిరుగుబాటు తప్పదు

నర్సీపట్నం రూరల్, మే 27, (మనసులో మాట) :

కార్మికుల హక్కులు కాలరాస్తే తిరుగుబాటు తప్పదని ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు హెచ్చరించారు. ఈ మేరకు వచ్చే నెల 5న నర్సీపట్నంలో భారీ సదస్సు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి నర్సీపట్నం మార్కెట్ యార్డ్ లో ప్రచార కరపత్రికను కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఠా కార్మిక సంఘం నాయకులు రమణ, జిల్లా నాయకులు అప్పలరాజు, చిన్నయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్ ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు

- అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు
- ముస్లిం మతస్థులు ఉండే ప్రాంతాలు మసీదులు, సున్నిత ప్రాంతాల పరిశీలన
- అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం
- జిల్లా ఎస్పీ ఎ. ఆర్. దామోదర్

విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 27 :

బక్రీద్ పండుగను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలను చేపట్టినట్లు ఎస్పీ ఎ. ఆర్. దామోదర్ తెలిపారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను అర్ధరాత్రి సమయంలో ఎస్పీ స్వయంగా పరిశీలించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, సున్నిత ప్రాంతాలు, ప్రార్థనా స్థలాలు, రద్దీ కూడళ్లు, రాత్రి వేళల్లో జనసంచారం ఉండే ప్రదేశాలను స్వయంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. రాత్రి వేళల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తత, గస్తీ నిర్వహణ విధానం, చెక్‌పోస్టుల పనితీరు, వాహన తనిఖీలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. రాత్రి గస్తీ నిర్వహిస్తున్న పోలీసు బృందాలతో మాట్లాడుతూ విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ప్రతీ పోలీసు సిబ్బంది తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. పండుగల సమయంలో శాంతిభద్రతలు అత్యంత కీలకమని, ప్రజలు భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకునేలా జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రత్యేకంగా ప్రార్థనా స్థలాల వద్ద భద్రతను మరింత పెంచాలని, రాత్రి గస్తీలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, పశువుల అక్రమ రవాణా అరికట్టాలని, గోవధ జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అంతేకాకుండా ట్రాఫిక్ నిర్వహణపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు. ఈ తనిఖీలలో అర్ధరాత్రి సంచరిస్తున్న వారిని ఆపి, ఎక్కడనుండి వస్తున్నది, ఎక్కడికి వెళుతున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు.

గరివిడి ఎస్ఐ చొరవతో తప్పిపోయిన వృద్ధురాలు క్షేమం..

గరివిడి, మే 27:

అపరిచిత ప్రాంతంలో దారి తప్పి అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న ఓ వృద్ధురాలిని గరివిడి ఎస్ఐ బి లోకేశ్వరరావు మానవత్వంతో ఆదుకుని సురక్షితంగా కుటుంబ సభ్యులకు చేర్చిన ఘటన స్థానికంగా ప్రశంసలు అందుకుంది.

శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం నియోజకవర్గంలోని కవిటి మండలం నెలవంక గ్రామానికి చెందిన బుగత జేజమ్మ (69) తన కుమారుడు, కోడలు, మనవళ్లతో కలిసి తిరుపతి యాత్రకు బయలుదేరారు. శ్రీకాకుళం రైల్వే స్టేషన్‌లో పూరీ-తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలును ఎక్కిన కుటుంబ సభ్యులు ప్రయాణంలో గాఢనిద్రలో ఉండగా, మతిస్థిమితం సరిగా లేని జేజమ్మ పొరపాటున చీపురుపల్లి రైల్వే స్టేషన్ వద్ద దిగిపోయారు. రైలు కదిలిన తర్వాత ఆమె కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురై గాలించినా ఫలితం లేకపోయింది. మరుసటి రోజు గరివిడి మండలం అప్పనవలస సెంటర్ వద్ద ఓ వృద్ధురాలు అచేతన స్థితిలో చెట్టు కింద కూర్చొని ఉండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే గరివిడి పోలీసులకు సమాచారం అందించారు. స్పందించిన ఎస్ఐ బుడుమూరు లోకేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకుని వృద్ధురాలిని చికిత్స నిమిత్తం చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల పర్యవేక్షణలో ఆరోగ్యం కుదుటపడిన అనంతరం ఆమె తెలిపిన వివరాల ఆధారంగా సంబంధిత ప్రాంత మహిళా పోలీసుల సహాయంతో కుటుంబ సభ్యుల వివరాలు సేకరించి సమాచారం అందించారు.

ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీపీ మొల్లేటి కృష్ణవేణి

మునగపాక, మే 27, మనసులో మాట

ఇటీవల మునగపాక మండలం ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించిన మోల్లేటి కృష్ణవేణి ఎలమంచిలి నియోజకవర్గం శాసన సభ్యులు సుందరపు విజయకుమార్ ని కలిశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కృష్ణవేణి పలు సమస్యలను ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ దృష్టికి తీసుకువచ్చారు. వచ్చే వర్షాకాలం మండలంలో వున్న కొన్ని ఇరిగేషన్ కాలువ సమష్యలు, ఎమ్మెల్యేదృష్టికి తీసుకు వెళ్లగా ఆయన వాటి పై త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని తన వంతు సాయం ఎప్పుడు ఉంటుంది అని ఎంపీపీ కి ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేత మొల్లేటి నారాయణరావు, మొల్లేటి శంకర్, మోల్లేటి అభి పాల్గొన్నారు.

మహానాడును పెద్దపండుగలా చేసుకున్న తెలుగు తమ్ముళ్లు

- **హైబ్రిడ్ మహానాడులో ఎంపీ కలిశెట్టి దంపతులు**

ఎచ్చెర్ల మే 27 మనసులో మాట:

శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకమైన పసుపు పండగ మహానాడు కార్యక్రమాన్ని ఈరోజు, రేపు రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ విధానంలో జరుగుతుండగా ఈరోజు విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఎచ్చెర్ల నియోజకవర్గం లో 10 క్లస్టర్లలో జరుగుతున్న హైబ్రిడ్ మహానాడు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ ప్రథమంగా రణస్థలం మండలం జె. ఆర్.పురం హెడ్ క్వార్టర్ లో గల కళ్యాణ మండపంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమం ద్వారా ప్రారంభించారు. హైబ్రిడ్ మహానాడు 2026 కార్యక్రమంలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి,ఎంపీ కలిశెట్టి, ఆయన సతీమణి ప్రభ నాయుడుతో కలిసి క్యాంప్ కార్యాలయం నుండి సైకిల్ తొక్కుతూ మహానాడు వేదిక వద్దకు వచ్చారు.

ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి మాట్లాడుతూ నాయకులకు, కార్యకర్తలకు అందరికీ మహానాడు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహానాడు అనేది ముఖ్యంగా మనందరి కార్యకర్తల పండగని, పార్టీ అధిష్టానం ముఖ్యంగా కార్యకర్త - అధినేత అనే నినాదాన్ని తీసుకొని కార్యకర్తల సంక్షేమం, వారికి పార్టీలో గౌరవ సముచిత కల్పించే విధంగా మహానాడు వేదికగా తీర్మానాలు చేయటం బహుశా ప్రపంచంలో మరే యితర పార్టీకి ఉండకపోగా , ప్రధానంగా కార్యకర్తలను ఉద్దేశించి ఇటువంటి కార్యక్రమాలు చేయడం తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలపై ఉన్న విశ్వసనీయతకు నిదర్శనమని తెలియజేస్తూ..

డిజిటల్ మహానాడు 2026 యొక్క ప్రధాన థీమ్ "స్త్రీ శక్తి "అనే నినాదాన్ని తీసుకొని పార్టీ అధిష్టానం మహిళల రక్షణ, సాధికారత, అభ్యున్నతకై తీర్మానాలను ఆమోదించి మహిళల హక్కులు, చట్ట సభల్లో రిజర్వేషన్లు, మరియు రాజకీయ ఎదుగుదలకు తీసుకుంటున్న చర్యల గురించి మహానాడు వేదికగా ప్రత్యేకంగా చర్చలు జరపడం అనేది తెలుగుదేశం పార్టీకి మహిళల అభ్యున్నతి పట్ల ఉన్న అంకిత భావానికి నిదర్శనం అనే అన్నారు.

కలెక్టరేట్ పనుల్లో వేగం పెంచాలి

- **పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**
- **డ్రైవర్లకు విశ్రాంతి గదులు, కేఫెటేరియా ఏర్పాటుకు ఆదేశం**

శ్రీకాకుళం, మే 27 (మనసులో మాట) :

శ్రీకాకుళంలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ పనులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాంప్లెక్స్ ప్రధాన ద్వారం పనులు, విశాలమైన పార్కింగ్ ఏరియా, పాదచారుల కోసం ఏర్పాటు చేస్తున్న టైల్స్ పనులను ఆయన నిశితంగా పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, కాంప్లెక్స్ ఆవరణలో ఎక్కడా వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగిన వాలుతో నేరుగా డ్రెయిన్లలోకి వెళ్లేలా శాశ్వత ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వాహనదారుల సౌకర్యార్థం విశాలమైన పార్కింగ్ ఏరియాను అందుబాటులోకి తేవాలన్నారు. అలాగే, సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వాహన డ్రైవర్ల కోసం పార్కింగ్ ఆవరణలోనే ప్రత్యేక విశ్రాంతి గదులు, ఆధునిక కేఫెటేరియాతో పాటు ప్రత్యేకంగా శౌచాలయాల నిర్మాణాన్ని చేపట్టాలని కలెక్టర్ అధికారులను సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, గడువులోగా పనులన్నీ పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తీరం అభివృద్ధి చేయాలి

- **షిప్ బిల్డింగ్, పోర్ట్ లు, ఫిషింగ్ హార్బర్ ల నిర్మాణం జరిపించండి**
- **అసెంబ్లీలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్**

ఎచ్చర్ల, మే 27, (మనసులో మాట):

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు షిప్ బిల్డింగ్ పరిశ్రమ, పోర్ట్ లు, ఫిషింగ్ హార్బర్ ల నిర్మాణం జరగడం వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందుతుంది అనే అంశాలను ప్రస్తావన చేయడం జరిగింది. నేడు ఆ దిశగా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం లోని ఎన్డీఏ ప్రభుత్వం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి అందించిన మరో గొప్ప సపోర్ట్ దుగరాజపట్నం పోర్ట్.

ఇప్పుడు రూ.30,000 కోట్ల మెగా షిప్పింగ్ క్లస్టర్ ఏర్పాటు దిశగా చారిత్రాత్మక అడుగులు పడడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ మాత్రమే కాదనీ ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి, యువత ఉపాధికి, పారిశ్రామిక ప్రగతికి బలమైన పునాది అనీ ప్రజల ఆకాంక్షలను శాసనసభ వేదికగా వినిపిస్తూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే ఎన్ఈఆర్ నాయకత్వానికి ఇది నిదర్శనమని క్యాడర్ అంతా మంచి జోష్ లో ఉన్నారు.

ఎంతో ఘనంగా మహానాడు–2026 వేడుకలు

మునగపాక, మే 27, మనసులో మాట

యలమంచిలి నియోజకవర్గంలోని ఏడవ,క్లస్టర్లలో హైబ్రిడ్ పద్ధతిలో ఎంతో ఘనంగా నిర్వహించిన మహానాడు-2026 వేడుకలలో యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ , టిడిపి ఎలమంచిలి నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలతో కలిసి టీడీపీ యువనాయకులు, శ్రీ ధర్మ ఫౌండేషన్ చైర్మన్ కర్రి సాయి కృష్ణ రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ డైరెక్టర్ బిమర్శెట్టి శ్రీనివాసరావు , రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం,పాల్గొన్నారు.

ఏడవ క్లస్టర్ ఇంచార్జ్ రమేష్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మహానాడు కార్యక్రమం పార్టీ బలోపేతానికి, కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు కీలక వేదికగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తోందని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సభా ప్రాంగణంలో ఎల్ ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసి కేంద్ర కార్యాలయం నుండి జరుగు మహానాడు ప్రముఖుల ఉపన్యాసాలను పార్టీ శ్రేణులు ఎంతో ఆసక్తిగా విన్నారు. ఈ సందర్భంగా మహిళా శక్తి పై ప్రత్యేకమైన శ్రద్ధ వహించి మహిళలకు ఘనంగా సత్కరించారు. ఆదారి జానకి, కడియం అనురాధ, రేపాక మాలతి లను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ నాయుడు, సబ్బి శ్రీనివాసరావు, దాడి శ్రీనివాసరావు, మల్ల వరహానరసింగరావు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహానాడు మనందరి పండుగ

- **డిజిటల్ మహానాడు–2026 లో మాజీ మంత్రి ఎమ్మెల్యే కళా**

ఎచ్చర్ల,మే 27, (మనసులో మాట):

ఈరోజు చీపురుపల్లి నియోజకవర్గం, గరివిడి మండలం, క్లస్టర్ 3 లో జరుగుతున్న తెలుగు తమ్ముళ్ల మహా పండుగ తెలుగు దేశం "డిజిటల్ మహానాడు" కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు, చీపురుపల్లి శాసన సభ్యులు కిమిడి కళావెంకట రావు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని తెలుగు దేశం కార్యకర్తలు, అభిమానులు మొత్తం క్యాడర్ తో కలిసి అట్టహాసంగా అంగరంగ వైభవంగా , కోలాహలంగా జరుపుకున్నారు. వెజినరీ చంద్రబాబు నాయుడు వారి అడుగుజాడలలో లోకేష్ నాయకత్వంలో స్వర్ణాంధ్ర సాధనలో అందరూ కలిసికట్టుగా నడవాలని, మహానాడు మన అందరి పండుగ అని పిలుపునిచ్చారు.

వృద్ధురాలి మరణం వెనుక మిస్టరీని ఛేదించిన కశింకోట పోలీసులు

హత్యకు గురైన దుమ్మ నాగమ్మ ఫైల్ ఫోటో

- చెవి దిద్దుల కోసం వృద్ధురాలిని హత్య చేసిన మహిళ అరెస్ట్
- అతి తక్కువ సమయంలో కేసును చేదించిన సిఐ ఎ .స్వామి నాయుడు, ఎస్సై లక్ష్మణరావు, సిబ్బందిని అభినందించిన డీఎస్పీ శ్రావణి.

కశింకోట, మనసులో మాట

తప్పు చేసిన వారు ఎప్పటికీ చట్టం కళ్ళు కప్పి తప్పించుకుపోలేరు అని మరోసారి నిరూపించారు కశింకోట పోలీసులు . చెవి దిద్దుల కోసం హత్య అని ఆశ్చర్య పోతున్నారు జనాలు ఈ నేపథ్యంలో ఈనెల 16 న కశింకోట గ్రామస్తురాలు దమ్ము నాగమ్మ (85) అనుమానస్పద మృతిపై కశింకోట ఎస్.ఐ కె. లక్ష్మణ రావు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు సమయంలో మృతురాలు దమ్ము నాగమ్మ హత్యకు గురైనట్లు వెలుగులోకి రావడంతో, కశింకోట సి.ఐ ఎ. స్వామి నాయుడు కేసును వేరే కోణంలో తదుపరి దర్యాప్తు చేపట్టారు. సి.ఐ ఎ. స్వామి నాయుడు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, సాంకేతిక ఆధారాలు, సాక్ష్యాధారాలు ఇతర కీలక సమాచారాన్ని సేకరించి లోతుగా విచారణ చేపట్టారు. నిజమైన దోషిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ కార్యాలయంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో డీఎస్పీ శ్రావణి మాట్లాడుతూ దమ్ము నాగమ్మ మరణం అనుమానాలకు తావివ్వడంతో మా సిఐ స్వామి నాయుడు, ఎస్ఐ లక్ష్మణ రావు లు ఆ మరణం పై ఎటువంటి ఫిర్యాదులు లేకపోయినా ఆ మరణం సహజ మరణం కాదు హత్య అని వెలుగులోకి రావడంతో మా పోలీసులు దర్యాప్తు చేపట్టారు అన్నారు.

బుచ్చెంపేటలో జనసేన ఇంచార్జ్ పివివిఎస్ఎన్ రాజు పర్యటన – కార్మికులకు సేవా కార్యక్రమాలు.

రోలుగుంట మనసులో మాట మే 27.

అనకాపల్లి జిల్లా, చోడవరం నియోజకవర్గం రోలుగుంట మండలం బుచ్చెంపేట గ్రామంలో గల రావణాపల్లి జలాశయం పరివాహక ప్రాంతంలో కొనసాగుతున్న ఎన్ఆర్ఈజీఎస్ పనులను ఈరోజు జనసేన పార్టీ చోడవరం ఇంచార్జ్ పివివిఎస్ఎన్ రాజు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల్లో పాల్గొంటున్న గ్రామ ప్రజలను ఆయన కలిసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటిని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రోలుగుంట మండల వీర మహిళ అధ్యక్షురాలు శ్రీమతి మహేశ్వరి రమణ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మంది కార్మికులకు బట్టర్ మిల్క్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అదే విధంగా బుచ్చెంపేట ప్రభుత్వ హైస్కూల్‌లో 543 మార్కులతో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని నడిపింటి భాగ్యశ్రీని అభినందిస్తూ, ఆమెకు చిరుసన్మానం చేసి ప్రోత్సాహంగా రూ.1000 నగదును శ్రీమతి మహేశ్వరి రమణ అందజేశారు.తదుపరి గ్రామానికి చెందిన శ్రీమతి ఉలభాల రాజుకు వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.92,000 చెక్కును పివివిఎస్ఎన్ రాజు చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన అనిమిరెడ్డి మహేశ్వరును రాజు అభినందించారు.

మహానాడు వేదికగా మహిళా శక్తిని చాటిన టిడిపి

:-మంత్రి కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం మే 28 తేదీ మనసులో మాట:-

ప్రధాని మోడీ పొదుపు సూచనలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హైబ్రిడ్ పద్ధతిలో మహానాడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మంత్రి శ్రీనివాస్ అన్నారు. గజపతినగరం నియోజకవర్గ పరిధిలో 12 ఏసీ కనెక్షన్ సెంటర్లో నిర్వహిస్తున్న హైబ్రిడ్ మహానాడు కార్యక్రమాలను పర్యవేక్షించిన సందర్భంగా స్థానిక పట్టాభి కాంప్లెక్స్ ఉష కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముందుగా పార్టీ కార్యాలయంలో జండా ఆవిష్కరణ చేసి, అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు... మహానాడు కార్యక్రమాన్ని నేడు హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించడం దానికి మద్దతుగా ఇంట్లో ఫంక్షన్ లా జరుపుకోవడానికి ముందుకు వచ్చిన తెలుగు తమ్ముళ్లు చైతన్య ఆదర్శనీయమని కొనియాడారు. రెండు రోజులపాటు జరిగే మహానాడులో

పార్టీ అధినేతలు పలు అంశాలపై కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి సాధారణ కార్యకర్త, మండల పార్టీ అధ్యక్షులు అయిన టువంటి సాధారణ మహిళ నాయకురాలు గంట్యాడ శ్రీదేవిని,నేడు మంగళగిరిలోనే పూలేట్ బ్యూరో సభ్యురాలుగా చేసి నేడు మహానాడు వేదికపై మాట్లాడి అవకాశం ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ గొప్పతనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మక్కువ శ్రీధర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లెంక చిన్ననాయుడు, కస్టర్ ఇంచార్జ్ వి వి ప్రదీప్ కుమార్, టిడిపి నాయకులు కుమార్ బాబు, ఏఎంసీ డైరెక్టర్, పిఎసిఎస్ డైరెక్టర్లు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

రోలుగుంట లో మినీ మహానాడు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కె. ఎస్. ఎన్ రాజు

రోలుగుంట మనసులో మాట మే 27.

అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గంలోని రోలుగుంట మండలంలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్. రాజు ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ అభి

వృద్ధికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మన రోలుగుంట మండలంలో మొదటి క్లస్టర్ శరభవరం పంచాడ చంద్ర ఆధ్వర్యంలో 14 గ్రామాలుగాను అలాగే రెండవ క్లస్టర్ సుర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో 10 గ్రామాలకు మహానాడు కార్యక్రమం నిర్వహించారు. అలాగే చోడవరం నియోజకవర్గంలో సుమారు 13 క్లస్టర్లలో మినీ మహానాడు కార్యక్రమం విజయవంతమైందని దీంతో పాటు రేపు కూడా ఇలాగే విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఒకే వేదికపై 1,875 తీర్మానాలు ఆమోదించడం పార్టీ చరిత్రలో విశేషమని చెప్పారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పార్టీ కట్టుబడి ఉందని వివరించారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర అభివృద్ధికి మరింత కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

చీడికాడలో మారు మోగిన పసుపు పండుగ

- మహానాడుకు భారీగా తరలి వచ్చిన టీడీపీ కుటుంబ సభ్యులు.
- చీడికాడలో పండుగ వాతావరణం.

చీడికాడ, మే 27,(మనసులో మాట)

తెలుగు దేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వచిన హైబ్రిడ్ మహానాడు కార్య క్రమం చీడికాడలో కన్నుల పండుగగా జరిగింది. దీనిలో భాగంగా వైవిఆర్ కళ్యాణమండపంలో జరిగిన పసుపు పండుగకు టీడీపీ

కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో భారీగా తరలివచ్చారు. కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు పాల్గొని కార్యకర్తలతో కలిసి మెయిన్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి ర్యాలీగా తరలివచ్చి మహానాడు జరిగే సభాప్రంగణానికి తరలివెళ్లారు. ఓ పక్క తెలుగు తమ్ముళ్లు సభాప్రంగణం వద్ద తెలుగు దేశం పార్టీ జెండాను ఎగురవేసి మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు మాట్లాడుతూ 45 ఏళ్ల తెలుగు దేశం పార్టీకి కార్యకర్త లే వెన్నుముక్క అని అన్నారు.

మై టీడీపీ యాప్‌తో కింది స్థాయి కార్యకర్తకూ గుర్తింపు

- **మహానాడులో తీర్మానం ప్రవేశపెట్టిన కిమిడి నాగార్జున**

విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 27:

సాంకేతిక పరిజ్ఞానాన్ని కింది స్థాయి కార్యకర్త వరకు తీసుకెళ్లవచ్చని 'మై టీడీపీ' యాప్ నిరూపించిందని విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షులు కిమిడి నాగార్జున తెలిపారు. బుధవారం గుంటూరు లోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన హైబ్రిడ్ మహానాడు కార్యక్రమంలో 'మై టీడీపీ' యాప్‌పై తీర్మానాన్ని నాగార్జున ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. 'మై టీడీపీ' యాప్ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇచ్ఛాపురం నుంచి అనంతపురం వరకు పార్టీ కార్యకర్తలు నిర్వహిస్తున్న కార్యక్రమాలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా అందరూ వీక్షించే అవకాశం కలిగిందన్నారు. పార్టీ కార్యకర్తల పని తీరుకు గుర్తింపు లభించేలా ఈ యాప్ ఉపయోగపడుతోందని చెప్పారు. ఐటీ రంగాన్ని తొలి నుంచే ప్రోత్సహించిన నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి వల్లే రాష్ట్రంలో సాంకేతిక అభివృద్ధికి పునాది పడిందన్నారు. అనంతరం ఐటీ శాఖ బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ కూడా సమాచార సాంకేతిక రంగానికి ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. ఈ ప్రభావంతో విశాఖపట్నంలో గూగుల్ , కాగ్నిజాంట్ , టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వంటి సంస్థలు స్థాపించబడ్డాయని తెలిపారు. దీంతో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. తనకు విజయనగరం డీసీసీబీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న సహకార రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు.

మాడుగుల లో ఘనంగా మహానాడు

వి మాడుగుల మే 27 (మనసులో మాట)

మండల కేంద్రమైన మాడుగుల షాదీ ఖానాలో బుధవారం తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది ఈ సందర్భంగా మాడుగుల శాసనసభ్యులు తనయుడు బండారు అప్పలనాయుడు మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి దాసరి శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యే గౌరెడ్డి రామానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని దివంగత ఎన్టీఆర్ పార్టీ ప్రారంభించిన దగ్గర నుండి నీతికి ధర్మానికి కట్టుబడి ఉందన్నారు ఆ రోజుల్లో తెలుగుదేశం పార్టీని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత ఎన్టీఆర్ దే నని మనం ఎప్పటికీ మర్చిపోలేం అలాగే తెలుగుదేశం హయంలో ఎన్నో పథకాలు పెట్టారు అవన్నీ కూడా నెరవేర్చారు అది తెలుగుదేశం పార్టీ గొప్పతనం అన్నారు. ప్రతి ఊరికి సిమెంట్ రోడ్లు ,తారు రోడ్లు మెయిన్ రోడ్లు భారీ ఎత్తున వేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, అద్దే పల్లి జగ్గారావు ఉండూరు దేవుడు సన్యాసిరావు టిడిపి పట్టణ అధ్యక్షుడు పుప్పాల లక్ష్మీ నారాయణ, టిడిపి సీనియర్ నాయకులుఅప్పానభాస్కరరావు, టిడిపి మండల కార్యదర్శి పుప్పాల రమేష్ ,లెక్కల కాశి బాబు, బుద్దాల రమణ, అప్పానవెంకటరమణ ,మజ్జి విశ్వనాథం, కోపరేటివ్ సొసైటీ చైర్మన్ కొట్నాల త్రినాధరావు, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఎస్సై లక్ష్మీనారాయణ

చీడికాడ, మే 27, (మనసులో మాట)

చీడికాడ నూతన ఎస్సైగా లక్ష్మీనారాయణ బుధవారం బాధ్యతలు చేపట్టారు ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న సతీష్ ను కశింకోట ఎస్సైగా బదిలీ చేశారు ఈ సందర్భంగా ఎస్ఐ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ చీడికాడ మండలం ఏజెన్సీకి ముఖధారం కావడంతో గంజాయి నిర్మూలన కట్టడి చేస్తామన్నారు మండలంలో శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు లా అండ్ ఆర్డర్ కు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఎస్సై లక్ష్మీనారాయణ కోరారు

ఎస్.కోట నియోజకవర్గంలో ఘనంగా మహానాడు కార్యక్రమం

శృంగవరపుకోట,మే 27:

కొత్తవలస (మనుసులో మాట): నియోజకవర్గవ్యాప్తంగా 10 క్లస్టర్లలో మహానాడు వేడుకలను శ్రేణులు అత్యంత ఘనంగా నిర్వహించారు . ఇందులో భాగంగా కొత్తవలస మండలం తుమ్మికాపల్లి వద్ద ఉన్న రామ సాయి ఫంక్షన్ హాల్ లో క్లస్టర్ 8 మరియు చింతలపాలెం లో క్లస్టర్ 9 ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల అప్పల రాంప్రసాద్ మరియు నియోజవర్గ పరిశీలకులు చౌదరి బాబ్జి ముఖ్య అతిథిలగా పాల్గొన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి చిత్రపటానికి ఆమె ఘన నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలుతో నవశకానికి నాంది పలికిందని కొనియాడారు. మంగళగిరి వేదికగా మహానాడులో ప్రవేశపెట్టిన చారిత్రాత్మక తీర్మానాలను నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలంతా కలిసి మై టీడీపీ యాప్ ద్వారా డిజిటల్ పద్ధతిలో ఏకగ్రీవంగా బలపరిచారు. మంగళగిరి ప్రధాన వేదికగా జరుగుతున్న మహానాడు ప్రారంభ సభలో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ గారు చేసిన ఉద్వేగభరిత ప్రసంగాలను రామ సాయి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన భారీ లైవ్ స్క్రీన్ల ద్వారా ఎమ్మెల్యే, పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి వీక్షించారు.

పండగలా జరుపుకున్న_డిజిటల్ మహానాడు

- **హాజరైన మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు**

నెల్లిమర్ల, మే 27:(మనసులో మాట)

డెంకాడ మండలం మోపాడు గ్రామంలో శాండిల్య గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు బుధవారం ఉదయం 9 గంటలకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని టిడిపి నేతలు కార్యకర్తలు ఆనందోత్సాహాల మధ్య సందడిగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు పతివాడ నారాయణ స్వామి నాయుడు హాజరయ్యారు. నెల్లిమర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ బంగారాజు సూచనల మేరకు డెంకాడ మండలం క్లస్టర్ 8 ఇంచార్జ్ మాజీ జడ్పిటిసి సభ్యులు పతివాడ అప్పలనారాయణ ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరిస్తూ, పార్టీ నేతలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ధర్మవరం దుర్గా దేవి ఆలయంలో భజన సప్తాహం

ఎస్. రాయవరం, మే27,(మనసులో మాట):

ఎస్. రాయవరం మండలం ధర్మవరం ఆగ్రహారం గ్రామంలోని శ్రీదుర్గాదేవి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా ఏడురోజులుపాటు నిర్వహించే భజన సప్తాహం బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ భజనకార్యక్రమం ఈ వచ్చేనెల మూడవతేదీ వరుకు ఏడు రోజులుపాటు జరుగుతుందని ఆలయ నిర్వహకులు తెలిపారు. ధర్మవరం పరిసర గ్రామాల భజన బృందాలు చే సప్తాహం నిర్వహించనున్నట్లు తెలిపారు.

మూడు క్లస్టర్ లలో పసుపు పండగ

పాలకొండ, మే 27, మనసులో మాట :

పాలకొండ నియోజకవర్గం లొ ఘనంగా మహానాడు కార్యక్రమం.టీడీపీ ఇంచార్జ్. పడాలభూదేవి. పాలకొండ నియోజకవర్గం లో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్. మానవ వనరుల శాఖా మంత్రివర్యులు నారా లోకేష్ బాబుగారి ఆదేశాలతో క్లస్టర్లలో డిజిటల్ మహానాడు ఘనంగా నిర్వహించటం జరిగింది . క్లస్టర్ 6లో గండి రామి నాయుడు ఆధ్వర్యం లో ఇంచార్జ్ పడాల భూదేవి అధ్యక్షతన కార్యక్రమం వేలాది మంది టీడీపీ కుటుంభ సభ్యులతో నిర్వహించారు. క్లస్టర్ 7 ఎల్. ఎల్.పురం లో క్లస్టర్ ఇంచార్జ్ వారాడ సుమంత్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా మహానాడు నిర్వహించారు. క్లస్టర్ 8 లో సి. ఎల్.నాయుడు కల్యాణ మండపం లో క్లస్టర్ ఇంచార్జ్ పల్లా కొండబాబు, మండల కన్వీనర్ గుమ్మడి సింహాద్రి ఆధ్వర్యం లో ఘనంగా డిజిటల్ మహానాడు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు ,కార్యకర్తలు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

పండగలా మహానాడు.. ఉత్సాహంగా పాల్గొన్న టిడిపి శ్రేణులు

కోటవురట్ల (మనసులో మాట)మే27:

కోటవురట్ల,పాములవాకలో బుధవారం మహానాడు కార్యక్రమాన్ని పండగలా నిర్వహించారు. పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల కేంద్రమైన కోటవురట్లలో జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు పార్టీ జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి మహానాడులో ప్రారంభించారు. పాములవాకలో పీఏసీఎస్ చైర్మన్ వేచలపు జనార్ధన్ మహానాడు ప్రారంభించారు.కోటవురట్ల మండలానికి పరిశ్రమలు తీసుకువచ్చి పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని టిడిపి సీనియర్ నాయకులు జానకి శ్రీను విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తీర్మానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ తీర్మానాన్ని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ద్వారా ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. అలాగే చౌడువాడ వద్ద సర్పా నదిపై ఆనకట్ట నిర్మించి భూములకు సాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. రెండు క్లస్టర్లలో 1,000 మంది పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా టిడిపి ముందుకు వెళుతున్నట్లు జనార్ధన్ తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జానకి హరి, స్థానిక ఎంపీటీసీ పీవీ సూర్యారావు పాల్గొన్నారు.

వైభవంగా జరుపుకున్న టిడిపి డిజిటల్ మహానాడు

నెల్లిమర్ల, మే 27, (మనసులో మాట):

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'డిజిటల్ మహానాడు' కార్యక్రమం స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు కీలక నాయకులు పాల్గొన్నారు. పూసపాటిరేగ ఏఎంసీ చైర్మన్ గేదెల గాయత్రి దేవి, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్లమెంట్ కార్యదర్శి లెంక అప్పలనాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజాప్పన్న, తెలుగు యువత అధ్యక్షులు నల్లం శ్రీనివాసరావు, తదితరులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించి, అనంతరం డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని వీక్షించారు.

పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం:

ఈ సందర్భంగా సువ్వాడ రవిశేఖర్ మరియు కడగల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, "మహానాడులో పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి, పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, టిడిపి విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆల్తి శ్రీను, అట్టాడ శ్రీధర్, తాడ్డి సత్యనారాయణ, బొంతు రమణ తదితరులు పాల్గొని తమ మద్దతును తెలిపారు.

ఉత్సాహభరితంగా సాగిన హైబ్రిడ్ మహానాడు వేడుకలు

నెల్లిమర్ల,మే 27, (మనసులో మాట):

భోగాపురం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించిన హైబ్రిడ్ మహానాడు కార్యక్రమంలో భోగాపురం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, గ్రామ స్థాయిలో పార్టీ విస్తరణ, ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధానాలపై నాయకులు కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. మహానాడు ద్వారా పార్టీ సిద్ధాంతాలు, ఎన్టీఆర్ ఆశయాలు మరియు పార్టీ అధినేతల దిశానిర్దేశాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.అలాగే పార్టీ విజయానికి కార్యకర్తలే బలమని, గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతూ నాయకులు పార్టీ అభివృద్ధికి ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి నీలాపు అప్పలరామిరెడ్డి ,క్లస్టర్ ఇంచార్జి పిడుగు తోటారావు, ఏ ఎం సి డైరెక్టర్ గరి వెంకటరమణ, ఎంపిటిసి వెంకటసత్యం , మండల పార్టీ ఉపాధ్యక్షులు కోలా రామసూరి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఐదేళ్ల విధ్వంసకారుడు జగన్ : ఎంపీ కలిశెట్టి

విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 27 :

ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. నేడు నీతులు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది" అని విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ చేసిన వ్యాఖ్యలను ఆయన పూర్తిగా ఖండించారు. విజయనగరం జిల్లాలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. స్థానిక సంస్థల ఏకగ్రీవాల వెనుక ఉన్న రక్తచరిత్ర ఎవరిది? అని ప్రశ్నించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల పేరిట జగన్ రెడ్డి చేసిన అరాచకాలను రాష్ట్ర ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. నామినేషన్లు వేయడానికి వెళ్లిన విపక్ష అభ్యర్థులను కిడ్నాప్‌లు చేసి, భయభ్రాంతులకు గురిచేసి, పోలీసులను అడ్డం పెట్టుకుని బలవంతపు ఏకగ్రీవాలు చేసుకున్న చరిత్ర జగన్‌ది కాదా? అన్నారు. ఐదేళ్లపాటు ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయించి, అర్ధరాత్రి అరెస్టులు చేస్తూ ఫ్యాక్షనిజం నడిపిన జగన్.. నేడు పోలీసుల గురించి మాట్లాడటం సిగ్గుచేటని తెలిపారు. దొంగ ఓట్లకు, అరాచకాలకు, కుట్రలకు ప్రజలను దగా చేయడం మోసం చేయడం వైసీపీ డిఎన్ఏ లోనే ఉందని ఆరోపించారు. జగన్ తన ఓటమిని అంగీకరించలేక, పక్క రాష్ట్రాల కథలు చెప్తూ కాలక్షేపం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో ఏపీలో లక్షలాది మంది సానుభూతిపరుల ఓట్లను దొంగతనంగా తొలగించింది మీ వైఎస్సార్‌సీపీ కాదా? అన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల వ్యవస్థను ప్రక్షాళన చేస్తుంటే జగన్‌కు వణుకు మొదలైందని విమర్శించారు. కుప్పంలో బోగస్ ఓట్ల గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదన్నారు. కుప్పం మున్సిపాలిటీ, తిరుపతి ఉప ఎన్నికలలో దొంగ ఓట్లుతో గెలిచిన వైసీపీ అరాచకాన్ని రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదని అన్నారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి, జగన్ వదిలివెళ్లిన అప్పుల ఊబి నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు అహర్నిశలు శ్రమిస్తోందని తెలిపారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో కేవలం బటన్ నొక్కుడు నాటకాలతో రాష్ట్రాన్ని దివాళా తీయించారని ఆరోపించారు. యువతకు ఉద్యోగాలు లేకుండా చేసి వలసల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసి నిరుద్యోగుల్లో భరోసా నింపిన ఘనత చంద్రబాబుదని, సూపర్ సిక్స్ హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, క్రమశిక్షణతో బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయని అన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ కేరాఫ్ అడ్రస్ వైసీపీ జగన్ మోహన్ రెడ్డేయని, బాబాయ్ వివేకానంద రెడ్డి గొడ్డలి పోటును.. గుండెపోటుగా చిత్రీకరించి ఏళ్ల తరబడి పొలిటికల్ మైలేజ్ పొందిన జగన్, ఈరోజు కూటమి ప్రభుత్వంపై 'డైవర్షన్ పాలిటిక్స్' అంటూ బురదజల్లడం హాస్యాస్పదమని అన్నారు. ఏపీ ప్రజలు చాలా తెలివైన వారని, అందుకే గత ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి కేవలం 11 సీట్లు ఇచ్చి జగన్ అహంకారాన్ని అణచివేశారని గుర్తుంచుకోవాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయధంకా మోగించడం ఖాయమని, జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా, అబద్ధాలు ప్రచారం చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు. కార్యకర్తలను రెచ్చగొట్టడం మాని, ప్రతిపక్ష హోదా కూడా లేని జగన్.. ప్రజాస్వామ్యబద్ధంగా ఎలా నడుచుకోవాలో నేర్చుకోవాలని హితవు పలికారు.

ఫ్లెక్స్ రహిత నగరంగా విజయనగరం: కమిషనర్

విజయనగరం, మే 27 (మనసులో మాట) :

ఫ్లెక్స్ రహిత నగరంగా తీర్చిదిద్దే ప్రక్రియలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కమిషనర్ బాలస్వామి స్పష్టం చేశారు. ఆయన ఆదేశాలతో ప్రణాళిక సిబ్బంది నగర వ్యాప్తంగా అనుమతులు లేని ఫ్లెక్సీలను తొలగించి వేశారు. మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి అక్కడక్కడ విరిగిపడిన ఫ్లెక్సీలను, ఫ్రేములను బుధవారం తొలగించి వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేని ఫ్లెక్సీలను ఏ ఒక్కరూ ఏర్పాటు చేయరాదన్నారు. చిన్నచిన్న ఫ్లెక్సీలు టెలిఫోన్, విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేస్తున్నారని అట్టి వారిపై అపరాధ రుసుములు విధిస్తామని స్పష్టం చేసారు. రహదారులపై విచ్చలవిడిగా నిర్మాణ సామాగ్రి, భవన వ్యర్థాలు వేయరాదన్నారు. ఈ మధ్యన కురుస్తున్న అకాల వర్షాల వల్ల ఫ్లెక్సీలు విరిగిపడి ప్రజా రవాణాను స్తంభించడంతో పాటు ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని అన్నారు. ఈదురుగాలులకు ఒక్కసారిగా ఫ్లెక్స్ లు కింద పడిపోవడంతో ప్రమాదాలు సంభవించే అవకాశం కూడా ఉందన్నారు. కావున ఫ్లెక్సీలు లేకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించామని చెప్పారు.

స్వతంత్ర భారత దిక్సూచి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ

- **కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తిన**

పార్వతీపురం మనసులో మాట మే 27:

స్వాతంత్ర భారతదేశ మొట్టమొదటి ప్రధాని, భారతరత్న, శాంతి కోకిల, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లాలో పార్వతీపురం నియోజకవర్గం లో బైపాస్ రోడ్డు కార్యాలయంలో పార్వతీపురం మన్యం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించారు

ఈ సందర్భంగా పార్వతీపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బత్తిన మోహన్ మాట్లాడుతూ నెహ్రూ సేవలు భారత జాతి మరువదు అని, స్వతంత్ర సమరయోధునిగా, భారతదేశ నవ శిల్పిగా, భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన మొట్టమొదటి ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ భారత జాతి ప్రజలు మన్ననను పొంది ఉన్నారని తెలియజేశారు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ భారతదేశ అభివృద్ధికి ఎంతగానో శ్రమించి దేశాన్ని పురోగతి వైపు నడిపించిందని గుర్తు చేశారు నెహ్రూ వర్ధంతి కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చొక్కాపు వెంకటరమణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తీళ్ల గౌరీశంకరరావు, పార్వతీపురం మన్యం జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలక రంజిత్ కుమార్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మర్రాపు తిరుపతిరావు, గొట్టాపు రవి, మామిడి చంద్రకుమార్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు

రెపరెపలాడిన పసుపు జెండా

విజయనగరం, మే 27 (మనసులో మాట) :

మహానాడు 2026 కార్యక్రమం తొలిరోజు జిల్లా వ్యాప్తంగా పసుపు జెండా రెపరెపలాడింది. విజయనగరం మెసానిక్ టెంపుల్ లో (క్లస్టర్ నెంబర్లు 5, 6, 8) ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. క్లస్టర్ 1, 2లకు సంబంధించి శ్రీ లక్ష్మీనారాయణ ఫంక్షన్ హాల్ అయ్యన్నపేటలోను, క్లస్టర్ 3, 4లకు సంబంధించి శ్రీ శ్రీనివాస ఫంక్షన్ హాల్ పడాలపేటలో ఏర్పాటు చేసిన మహానాడులో ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు, నియోజకవర్గ పరిశీలకులు పీవీజీ కుమార్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముసిరిపాడులో ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా

- స్పెషల్ ఆఫీసర్, డిప్యూటీ ఎంపీడీవో ఆధ్వర్యంలో చర్యలు

హుకుంపేట మే 26 మనసులో మాట :

మండలంలోని చీకుమద్దుల పంచాయతీ పరిధిలోని ముసిరిపాడు గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్య నివారణకు జిల్లా కలెక్టర్ నిశాంతి ఆదేశాల మేరకు బుధవారం ట్యాంకర్ల ద్వారా మినరల్ వాటర్ సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో చీకుమద్దుల స్పెషల్ ఆఫీసర్ పొట్టంగి మోహన్ రావు, హుకుంపేట డిప్యూటీ ఎంపీడీవో కే. శ్రీనివాస దేవరాజ్, వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కలెక్టర్ నిశాంతి మరియు ఐటీడీఏ పీఓ ఆదిత్య వర్మ ఆదేశాల మేరకు మూడు రోజుల్లో బోర్‌వెల్, మోటార్ ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం కల్పిస్తామని తెలిపారు. అప్పటి వరకు గ్రామానికి ట్యాంకర్ల ద్వారా మినరల్ వాటర్ సరఫరా కొనసాగిస్తామని చెప్పారు. వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు మాట్లాడుతూ, గ్రామంలో త్రాగునీటి సమస్యపై కలెక్టర్, ఐటీడీఏ పీఓలకు సమస్యను ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించి చర్యలు చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొండతాబేలి ఆనంద్‌రాయుడు, కొండతాబేలి నారాయణరావు, వార్డు సభ్యులు కొండతాబేలి సురేష్, కొండతాబేలి నాగేశ్వరరావు, వంతల రంగారావు, సీదరి కొండబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, సిబ్బంది బడ్నెని నాగేశ్వరరావు, బాకూరు రామరాజు, వంతాల రవి, మహిళలు వంతాల కాంతమ్మ, చిలకమ్మ, రోజా, కొండతాబేలి ఇందిరమ్మ, శాంతి, సంధ్య, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

నేలకొరిగిన చెట్ల కొమ్మలు తొలగింపు

విజయనగరం, మే 27 (మనసులో మాట) :

నగరంలో మంగళవారం సాయంత్రం కురిసిన వర్షంతో పాటు, వీచిన ఈదురు గాలులకు నేలకొరిగిన చెట్ల కొమ్మలను కమిషనర్ బాలస్వామి ఆదేశాలతో ప్లాంటేషన్ సిబ్బంది బుధవారం తొలగించి వేస్తున్నారు. ఉద్యాన శాఖ అధికారి సంతోష్ నేతృత్వంలో ప్లాంటేషన్, ఇంజనీరింగ్ సిబ్బంది పలుచోట్ల రహదారులకు అడ్డంకిగా విరిగి ఉన్న చెట్లను యుద్ధ ప్రాతిపదికన తొలగించి వేశారు. సిబ్బంది గడ్డర్లు, కట్టర్లు, జెసిబిల సహాయంతో శుభ్రపరిచారు. రింగ్ రోడ్, ప్రశాంతి నగర్, పీఎస్ఆర్ కాలనీ, కాళీమాత టెంపుల్, రాజీవ్ నగర్ కాలనీ, ఆచంట గార్డెన్ తదితర ప్రాంతాలలో విరిగిన చెట్లు, కొమ్మలను తొలగించి యథాస్థితికి తీసుకొచ్చారు. కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలు, వైర్లు,రేకుల షెడ్డుల పై విరిగిన కొమ్మలను తొలగించారు. దీంతో ఆయా ప్రాంతాలలో రాకపోకలకు అంతరాయం లేకుండా ఇబ్బందులు తొలిగినట్లుయింది. విద్యుత్, ఆర్ అండ్ బి వంటి శాఖల సిబ్బంది సమన్వయంతో నేలకొరిగిన చెట్ల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది.

మహానాడు వేదికగా పాలకొండ టీడీపీలో మరో మారు గుప్పమన్న వర్గపోరు

- మొదటి నుండి పార్టీ కోసం కష్టపడిన వర్గానికి మొండి చెయ్యి..
- కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి పెద్దపీట

పాలకొండ, మే 27,మనసులో మాట :

పొత్తులో భాగంగా గత ఎన్నికలలో జనసేన అభ్యర్థిగా ఎమ్మెల్యే జయకృష్ణ గెలుపున కు కృషిచేసిన టీడీపీ సీనియర్ నాయకులు కర్నేన అప్పలనాయుడు వర్గానికి మహానాడు కు కనీసం ఆహ్వానం పలకని ఇంచార్జ్ పడాల భూదేవి. సీనియర్లను కాదని కొత్తగా పార్టీలో చేరినవారికి పదవులు కేటాయిస్తూ ఇంచార్జ్ ఏకపక్ష ధోరణిని వ్యతిరేకిస్తున్నాం అంటూ గలమెత్తిన 32 పంచాయితీలు తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా పసుపు పండుగ మహానాడు వేదికగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పాలకొండ టీడీపీ లోని వర్గపోరు మరో మారు బహిర్గతమైంది. 2024 ఎన్నికల నాటినుండి ఉప్పు నిప్పులా ఉన్న తెలుగుదేశం సీనియర్ల వర్గం, టీడీపీలోకి కొత్తగా చేరిన వర్గాల మధ్య అంతర్గత పోరు మహానాడు సాక్షిగా పతాక స్థాయికి చేరుకుంది. సాధారణ విధానంలో ఒక చోట కాకుండా ఈసారి క్లస్టర్ల వారిగా ఎక్కడకక్కడ జరుగుతున్న మహానాడులో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా తెలుగుదేశం పార్టీ పండగనుజరుపుకుంటున్నారు. రాత్రికి రాత్రి క్లస్టర్ ఇంచార్జిలుగా ఉన్న సీనియర్ లను తప్పించి కొత్త క్లస్టర్ ఇంచార్జిలను నియమించడం పార్టీలో తమకు అవమానించడమే అని ముందునుండి టీడీపీ వెంట ఉన్న నాయకులు కార్యకర్తలు విమర్శిస్తున్నారు.. సీనియర్ తెలుగుదేశం నాయకులు కర్నేన అప్పలనాయుడు, జాడ శ్రీధర్ లతో కలిసి నియోజకవర్గంలోని 32 పంచాయితీల టీడీపీ క్యాడర్ ఇంచార్జ్ భూదేవి నుండి కనీసం ఆహ్వానం లభించకపోవడంతో గుర్రుమంటున్నారు. పాలకొండ నియోజకవర్గంలో మహానాడు మరోసారి చర్చనీయంసమైంది. పార్టీని నమ్ముకుని ఉన్న సీనియర్లను కాదని కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి ఇంచార్జ్ ప్రాధాన్యత ఇవ్వడంపై క్యాడర్ మండిపడుతున్నారు. పాలకొండ నియోజకవర్గం టి. డి పారాపురం గ్రామంలో ఇంచార్జ్ భూదేవికి వ్యతిరేకంగా 32 పంచాయితీల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు సమావేశం అయ్యారు. ఒక వర్గంపై కావాలనే కుట్రపూరితంగా ఇంచార్జ్ వ్యవహరించడం పార్టీలో చీలికలకు కారణమవుతుందని దానివల్ల రానున్న ఎన్నికలలో పార్టీ బలం తగ్గే ప్రమాదముందని కర్నేన అప్పలనాయుడు అభిప్రాయపడుతున్నారు. గడిచిన ఎన్నికలలో తెలుగుదేశం అధిష్టానం ఆదేశాలతో మేము కూటమి అభ్యర్థిగా జయకృష్ణ గెలుపుకు కృషి చేశామని పార్టీ అధిష్టానం ఆదేశాలను పాటించడం వల్లే మాకు ఇంచార్జ్ భూదేవి తమకు మహానాడుకు ఆహ్వానం ఇవ్వలేదా అంటూ అప్పలనాయుడు ప్రశ్నించారు. త్వరలోనే జిల్లా ఇంచార్జ్ అచ్చెంనాయుడు ను కలిసి తమ సమస్యలను ప్రస్తావిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబును కూడా కలిసి ఇంచార్జ్ పడాల భూదేవిపై పిర్యాదు చేస్తామని తెలిపారు. పాలకొండలో జరుగుతున్న మహానాడుకు తమకు ఆహ్వానం అందకపోవడంతో రేపు యాలం కూడలి నుండి కోట దుర్గమ్మ గుడి వరకు 32 పంచాయితీలకు చెందిన దాదాపు 2వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహం వద్ద తమ 32 పంచాయితీల మహానాడు వేడుక నిర్వహిస్తామని తెలిపారు.

బొర్ర అభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశం

- జిల్లా కలెక్టర్ నిషాంతి. టి

అరకులోయ, మే 27 (మనసులో మాట):

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ నియోజకవర్గం అనంతగిరి మండలం బొర్ర ప్రాంత సమగ్ర అభివృద్ధి, పర్యాటక రంగ విస్తరణపై జిల్లా కలెక్టర్ నిషాంతి. టి సంబంధిత శాఖల అధికారులతో ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అనంతగిరి మండలం స్థానిక మండలప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారంతహశీల్దార్ ఎంపీడీవో, అటవీ శాఖ (ఫారెస్ట్), పర్యాటక శాఖ (టూరిజం) ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బొర్ర ప్రాంతానికి ఉన్న సహజ సిద్ధమైన వనరులను, పర్యాటక రంగాన్ని పూర్తి స్థాయిలో వాడుకుంటూ, స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులు కమిటీగా ఏర్పడి సమన్వయంతో పనిచేయాలని,అటవీ, పర్యాటక రెవెన్యూ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు.పర్యాటక రంగ విస్తరణలో బొర్ర ప్రాంతానికి వచ్చే పర్యాటకుల కోసం మౌలిక వసతుల రోడ్లు, తాగునీరు, రవాణా, వసతిసౌకర్యాలు కల్పనపై టూరిజం అధికారులకు కీలక సూచనలు చేశారు.అటవీ సంరక్షణ,పర్యావరణ సమతుల్యత, అభివృద్ధి పనులు చేపట్టే క్రమంలో అటవీ చట్టాలను గౌరవిస్తూ పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా పచ్చదనాన్ని కాపాడాలని ఫారెస్ట్ అధికారులను ఆదేశించారు. స్థానిక అభివృద్ధికై మండల స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాల అమలును ఎంపీడీవో, ఎమ్మార్వోలు, పంచాయతీ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, డి ఆర్ ఓ లోకేశ్వర రావు, పాడేరు డి ఫ్ ఓ, ఉమామహేశ్వరీ, మండల రెవిన్యూ అధికారి విరభద్ర చారి, ఎంపీడీవో కె ప్రభాకర్, టూరిజం ఏ ఈ పి. మదన్ మోహన్, ఇ ఓ పి ఆర్ డి, బొర్ర పంచాయతీ స్పషల్ అధికారి నరసింగరావు,ఏ ఇ ఆర్ డబ్ల్యూ గైతం, మండల సర్వేయర్ కె. రమేష్ మరియు పలుసాకకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

రైతుసేవా కేంద్రాలకు చేరిన రాయితీ వరివిత్తనాలు

గంట్యాడ, మే 27 (మనసులో మాట): గంట్యాడ మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలకు ఖరీఫ్ 2026 కు గాను రాయితీ వరి విత్తనాలు నిల్వలు తాజాగా చేరుకున్నాయి. ఈ రాయితీ వరి విత్తనాలను గంట్యాడ రైతు సేవా కేంద్రంలో బుధవారం గంట్యాడ మండల వ్యవసాయ అధికారి బి శ్యాం కుమార్ పరిశీలించారు. ఈ ప్రాంత రైతులు ఎక్కువగా వినియోగించే ఎంటియు 1121 రకం రాయితీ వరి విత్తనాలు గంట్యాడ మండల పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో సుమారు 2000 క్వింటాళ్ల రాయితీ వరి విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. కిలో విత్తనాలకు ₹10 రాయితీ ఉంటుందని, చిన్న సన్నకారు రైతులకు రాయితీ వరి విత్తనాలు ఇస్తామని ఈ సందర్భంగాగంట్యాడ మండల వ్యవసాయ అధికారి బి శ్యాం కుమార్ తెలియజేశారు.

కౌలు రైతులకు పెట్టుబడి రుణాలు ఇవ్వాలి

- **కౌలు రైతు సంఘం నాయకులు**

గజపతినగరం మే 28 తేదీ (మనసులో మాట):

కౌలు రైతులకు పెట్టుబడి సహాయం కింద రుణాలు ఇవ్వాలని కాలు రైతు సంఘం కార్యదర్శి రాకోటి రాములు, అధ్యక్షులు పైడుపునాయుడు ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి, అధ్యక్షులు రాకోటి రాములు, పైడిపు నాయుడు మాట్లాడుతూ... కూటమీ ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పాత కౌలు దారి చట్టాలను రద్దు చేసి, కొత్త కౌలు చట్టాలను తీసుకుని వస్తానని చెప్పారని నేటికీ ఇచ్చిన హామీ నెరవేర్చలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. అదేవిధంగా సాగు చేసే ప్రతి కౌలు రైతుకు భూ యజమాని ప్రమేయం లేకుండానే ఎరువులు ఇస్తామని చెప్పి నేడు యూరియా కార్డులను కొత్త పద్ధతులను తీసుకుని వచ్చే రైతులను ఇబ్బంది పెడుతున్నారని వెంటనే ఆ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు సేవా కేంద్రాల ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎరువులు ధరలను పెంచకుండా కంపెనీలు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. వరి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ పెట్టుబడి సహాయం కింద రుణాలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కార్యాలయం సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు పంటల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరాలతో విద్యార్థుల్లో మేధో వికాసం!

- **అవగాహన కల్పిస్తున్న ఆదివాసి మహిళ సంఘం జిల్లా కార్యదర్శి సైమావతి.**

హుకుంపేట మే 27 మనసులో మాట :

స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాల ద్వారా విద్యార్థుల్లో మేధోశక్తి, సృజనాత్మకత పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథపాలకురాలు ఎం. సత్యవతి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, హుకుంపేట శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విడిది శిబిరంలో భాగంగా విద్యార్థులకు కథలు చెప్పడం, పుస్తకాలు చదివించడం, మనోవికాసానికి తోడ్పడే ఆటలు నిర్వహించడం, సృజనాత్మక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పిల్లలు బయట తిరగకుండా గ్రంథాలయంలో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పుస్తక పఠనం, గేమ్స్ వంటి కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు. సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండి మానసిక వికాసాన్ని పెంపొందించుకోవడంలో ఈ శిబిరాలు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేసవి విజ్ఞాన శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ శాఖా గ్రంథాలయ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మహిళ సంఘం జిల్లా కార్యదర్శి సైమావతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా మహానాడు

నాతవరం మే27(మనసులో మాట):

తెలుగుదేశం పార్టీ మహానాడు సందర్భంగా నాతవరం మండలం క్లస్టర్ 5 కు సంబంధించి నాతవరం పెట్రోల్ బంక్ వద్ద ఉన్న సింగంపల్లి ఏసీ ఫంక్షన్ హాల్ నందు జరిగిన మహానాడులో పాల్గొన్న పట్టణ అధ్యక్షులు "చింతకాయల రాజేష్". ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ కన్వీనర్లు, మండల అనుబంద నాయకులు వందలాది సంఖ్యలో పాల్గొన్నారు.

జనసేన కార్యాలయంలో జనవాణి కార్యక్రమం

- **ప్రజల నుండి వినతుల స్వీకరించిన నియోజకవర్గ ఇన్చార్జి సూర్యచంద్ర**

నాతవరం, 27(మనసులో మాట):

నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధికంగా తాగునీరు, విద్యుత్, శానిటేషన్, పింఛన్ తదితర సమస్యలపై 9 వినతులు వచ్చాయని సూర్యచంద్ర తెలిపారు. జిల్లేడుపూడి గ్రామంలో ఎస్సీ కాలనీ నుంచి తాగునీటి సమస్యపై గ్రామస్థులు వినతిపత్రం అందజేయడంతో వెంటనే ఎంపీడీఓ ఎంఎస్.శ్రీనివాస్ మాట్లాడారు. జనవాణిలో వచ్చిన సమస్యలన్నిటిని సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వచ్చిన ప్రతీ వినతికి న్యాయం చేస్తానని చెప్పారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారంలో జనసేన పార్టీ ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు సూరిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన మహానాడు

నక్కపల్లి, మే 27 (మనసులో మాట): మండలంలోని మూడు క్లస్టర్లలో తెలుగు తమ్ముళ్లు నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో ఘనంగా ప్రారంభమైంది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 103వ జయంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రం నక్కపల్లి తో పాటు వేంపాడు, ఉద్దండపురం క్లస్టర్లలో మహానాడును వేడుకగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి క్లస్టర్ లోనూ భారీ ఎల్ఇడి తెరలు ఏర్పాటు చేసి వాటి ద్వారా మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నుముక అని కొనియాడారు. వర్చువల్ మరియు హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి టీడీపీ శ్రేణులు భారీగా హాజరయ్యాయి. ఈ కార్యక్రమంలో నాయకులు గింజాల లక్ష్మణ రావు, వెలగా శ్రీనివాసరావు, కొప్పిశెట్టి బుజ్జి, కురందాసు నూకరాజు, దేవర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా నిర్వహించే డిజిటల్ మహానాడు వేడుకలు

- **మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో**

నెల్లిమర్ల, మే 27, (మనసులో మాట): డెంకాడ మండలం కె.వి.ఆర్ లేఅవుట్ లో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ 7 ఇంచార్జ్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న కంది చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే డిజిటల్ మహానాడు కార్యక్రమంలో మొదటిగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు పతివాడ నారాయణ స్వామి నాయుడు హాజరు కాగా, పార్టీ అబ్జర్వర్ గా మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు మాట్లాడుతూ డిజిటల్ మహానాడు కార్యక్రమం సందర్భంగా కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి, ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధానంపై కార్యకర్తలకు పలు సూచన చేశారు. అదేవిధంగా మహానాడు కార్యక్రమం ద్వారా పార్టీ సిద్ధాంతాలు,అన్న ఎన్టీఆర్ ఆశయాలు, పార్టీ అధినేతల దిశా నిర్దేశాలను గూర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ లు, కో క్లస్టర్, కె ఎస్ ఎస్ లు, కార్యకర్తలు తో కలిసి దాదాపు 500 మంది తెలుగుదేశం పార్టీ సభ్యులతో అత్యంత వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

పసుపు పండుగకు పోటెత్తిన తెలుగు తమ్ముళ్లు

- **కార్యకర్తల్లో జోష్ నింపిన హైబ్రిడ్ మహానాడు**

గాజువాక (మనసులోమాట)మే 27 : గాజువాక నియోజకవర్గ పరిధిలో హైబ్రిడ్ తరహాలో నిర్వహించిన మహానాడు తొలిరోజు కార్యక్రమం క్యాడర్ లో జోష్ నింపింది.పాత గాజువాక పార్టీ కార్యాలయం వద్ద 73 వ వార్డు క్లస్టర్ ఇంచార్జి బలగా బాలు నాయుడు ఆధ్వర్యంలో 71,72,73,78 వార్డులకు సంబంధించి మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథిగా నియోజకవర్గ సమన్వయకర్త,ఏపీ పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాసరావు హాజరై తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఆ తర్వాత పార్టీ వ్యవస్థాపకులు,మహానేత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ చరిత్రలో ఈసారి మహానాడు సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది అన్నారు.తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర దేశాల్లో కూడా జరిగిన ఈ మహానాడు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ లో చోటు సంపాదించుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఐదేళ్ళ వైకాపా పాలనలో రాష్ట్రం అన్నింటా వెనకబడిందని,విధ్వంశం,హత్యా రాజకీయాలే లక్ష్యంగా నాటి వైకాపా నేతలు పాలన సాగించారని విమర్శించారు.2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఆదరించారని,అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని పరుగులు పెట్టించిందని అన్నారు.ఈసారి మహానాడును నెల్లూరులో అట్టహాసంగా నిర్వహించాల్సి ఉన్నా ప్రధాని నరేంద్ర మోదీ సూచన మేరకు మహానాడును హైబ్రిడ్ గా నిర్వహిస్తున్నామన్నారు.రెండు రోజుల ఈ పసుపు పండుగ ప్రతి కార్యకర్తలోను జోష్ నింపిందన్నారు.రెండు రోజుల కార్యక్రమాల్లో భాగంగా 28 న తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ జయంతి వేడుకలను ని నిర్వహిస్తున్నామన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా 12 క్లస్టర్ లలో వేడుకలు జరుగుతున్నాయని ప్రతి కార్యకర్తలో భరోసాన్ని ఇచ్చేందుకు మహానాడు గొప్ప వేదికగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో 73 వ వార్డు అధ్యక్షుడు సింగూరు అనంత్,72 వ వార్డు అధ్యక్షుడు అక్కిన లక్ష్మణరావు,మాజీ కార్పొరేటర్ రాజాన రామారావు,71 వ వార్డు అధ్యక్షుడు బొడ్డేడ నాయుడు,78 వ వార్డు ఇంచార్జి కోగంటి దీప్తి, కొల్లి నాగేశ్వరరావు,కనీస వేతనాల అమలు బోర్డు డైరెక్టర్ విల్లా రామ్మోహన్ కుమార్,కనకమహాలక్ష్మి ఆలయ డైరెక్టర్ సాలాపు రామారావు,నగర కార్పొరేషన్ డైరెక్టర్ విజయ్ కుమార్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెన్నెల ఈశ్వరరావు,వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఎస్.మురళి,రామచంద్రరావు,నంబారు దేముడు,కురందాసు కృష్ణ,పప్పు రాజారావు,పప్పు శంకరరావు,నమ్మి సింహాద్రి,కోగంటి లెనిన్

హుకుంపేటలో ఘనంగా 'మహానాడు'

- **పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి**
- **మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు**

హుకుంపేట మే 27 మనసులో మాట : నెల్లూరులో నిర్వహించాల్సిన తెలుగు దేశం పార్టీ మహానాడు ప్రత్యక్ష కార్యక్రమాలు ఇంధన కొరత కారణంగా రద్దు కావడంతో, పార్టీ రాష్ట్ర నాయకత్వం సూచనల మేరకు హుకుంపేట మండల కేంద్రంలో హైబ్రిడ్ విధానంలో వర్చువల్ మహానాడు సమావేశాలు ఘనంగా నిర్వహించారు. ఈ నెల 27, 28 తేదీల్లో జరుగుతున్న మహానాడు కార్యక్రమాల్లో భాగంగా బుధవారం తొలి రోజు వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు స్థానిక ఆరాధ్య దైవం మొదకొండమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు

నిర్వహించారు. అనంతరం పసుపు జెండాలతో పార్టీ నినాదాల మధ్య భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ హుకుంపేట నాలుగు రోడ్ల జంక్షన్‌కు చేరుకోగా అక్కడ పార్టీ జెండాను ఆవిష్కరించారు. తదుపరి సంత షెడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన మహానాడు ప్రాంగణానికి చేరుకుని పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేదికపై రాష్ట్ర స్థాయి మహానాడు కార్యక్రమాలను హైబ్రిడ్ విధానంలో ప్రత్యక్ష ప్రసారం చేయగా, పార్టీ అధినేత ప్రసంగాన్ని నాయకులు, కార్యకర్తలు ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అరకు నియోజకవర్గ అబ్జర్వర్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ, హుకుంపేటలో మహానాడు తొలి రోజు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్యకర్తలు, మహిళలను అభినందించారు. పార్టీ క్రమశిక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పాల్గొన్న వారికి భోజన వసతి ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు, సీనియర్ నాయకులు, భారీ సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు, మహిళలు పాల్గొన్నారు.